

APTEL/26/A4813

# శ్రీ వార్త

జాతీయ తెలుగు దినపత్రిక

కొత్త ఆలోచన.. కొత్త వార్త




సంపుటి : 01 సంచిక :91 ఎడిటర్.: కూరేటి సతీష్ పేజిలు : 08, వెల రూ. 2రూ/ గురువారం - 08 - అక్టోంబర్ - 2026

Published From : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

# పాతికేళ్ల ప్రజా ప్రస్థానం..

## ప్రధాని మోదీకి ఏపీ కేబినెట్ అభినందన తీర్మానం




అమరావతి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాతికేళ్ల ప్రజా ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి ఆయనకు ఘనంగా అభినందనలు తెలియజేసింది. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా దేశానికి స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని అందిస్తున్నారని కొనియాడుతూ రాష్ట్ర కేబినెట్ ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించింది. అసాధారణ క్రమశిక్షణ, నిబద్ధత, గొప్ప దార్శనికతతో మోదీ దేశానికి విశిష్ట సేవలు అందిస్తున్నారని మంత్రివర్గం ప్రశంసించింది. తన దార్శనికత, స్పష్టమైన లక్ష్యాలు, సమర్థవంతమైన పాలనతో భారత్‌ను ప్రపంచపటంలో అత్యున్నత స్థానంలో నిలిపారని మిగతా 2 లో



### ఏపీలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు చేయబోతున్నాం రామ్మోహన్ నాయుడు

- కుప్పం, శ్రీకాకుళం విమానాశ్రయాలకు భూసేకరణ పూర్తయిందన్న రామ్మోహన్ నాయుడు
- భోగాపురం ఎయిర్‌పోర్టుతో పారిశ్రామికంగా ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందని ధీమా
- విశాఖ ఎకనామిక్ రీజియన్ త్వరలోనే వాస్తవరూపం దాల్చుతుందన్న కేంద్ర మంత్రి

### ఐదు లక్ష్యాలు నిర్దేశిస్తూ.. భారతీయులకు సరికొత్త నినాదం ఇచ్చిన ప్రధాని మోదీ



- 'మనం సాధించగలం' అంటూ మోదీ నినాదం
- ప్రభుత్వాధినేతగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధాని మోదీ
- 2047 నాటికి వికసిత భారత్‌తో పాటు ఐదు భారీ లక్ష్యాల ప్రకటన

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజల్లో సరికొత్త స్ఫూర్తిని నింపుతూ "మనం సాధించగలం" అనే కొత్త నినాదాన్ని ఇచ్చారు.



### ప్రజాసేవలో ప్రధాని మోదీ పాతికేళ్లు.. లోకేశ్ ప్రత్యేక పూజలు

- ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ అధినేతగా 25 ఏళ్లు పూర్తి
- వెంకటపాలెం వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంత్రి లోకేశ్ ప్రత్యేక పూజలు
- మోదీకి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థన
- ప్రధానిని 'ఆధునిక ఉక్కు మనిషి'గా అభివర్ణించిన లోకేశ్
- వికసిత్ భారత్ సంకల్పం నెరవేరాలని ఆకాంక్ష



## నా లక్ష్యం 100 ఎఫ్‌ఐఆర్‌లు.. వాటిని మెడల్స్ గా భావిస్తా: రాహుల్ గాంధీ

### భేటీ అనంతరం జంతర్ మంతర్‌లో నిరసనకు విపక్షాలు సిద్ధం

ఢిల్లీ: ఈసీ కార్యాలయం ముట్టడి నేపథ్యంతో తనపై నమోదైన ఎఫ్‌ఐఆర్‌ను తేలిగ్గా తీసుకున్న కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తన లక్ష్యం 100 ఎఫ్‌ఐఆర్‌లు అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్ని ఎఫ్‌ఐఆర్ లు నమోదు మిగతా 2 లో

తనపై నమోదైన ఎఫ్‌ఐఆర్‌పై స్పందించిన రాహుల్ గాంధీ

తనపై ఇప్పటికే 45 ఎఫ్‌ఐఆర్‌లు ఉన్నాయని వెల్లడి

'ఇండియా' కూటమి ఎంపీలతో ఖర్గే భోజన సమావేశం

## ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం దసరా కానుక.. రెండు డీఏలు విడుదల

### మొత్తం 6.37 శాతం పెరగనున్న కరువు భత్యం

- ఉద్యోగులకు రెండు పెండింగ్ డీఏలు మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వం
- అక్టోబర్ జీతంతో కలిపి పెరిగిన డీఏ చెల్లింపు
- ప్రభుత్వంపై ఏటా రూ. 2,500 కోట్ల అదనపు భారం



హైదరాబాద్: దసరా పండుగ ముందు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. పెండింగ్‌లో మిగతా 2 లో

## నిబద్ధతతో పనిచేస్తే నామినేటెడ్ పదవి

### 150 మంది కార్యకర్తలకు అవకాశం

తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి లోకేశ్ వెల్లడి



అమరావతి: పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన నాయకులు, కార్యకర్తలు కొందర్ని ఎవరి సిఫారసు అవసరం లేకుండా నేరుగా నామినేటెడ్ పదవులకు ఎంపిక చేయనున్నట్లు తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ మిగతా 2 లో



### యాదాద్రి ప్లాంట్‌పై హరీశ్‌కు భట్టి సవాల్.. రూ.40,000 కోట్ల భారం ఎవరిదని ప్రశ్న!

- బొగ్గు లింకేజీ లేకుండానే ప్లాంట్ కట్టి ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని భట్టి ఆరోపణ
- గరిష్ఠ డిమాండ్ ఉన్నా రాష్ట్రంలో కరెంట్ కోతలు లేవని వెల్లడి
- జెన్‌కో, ట్రాన్స్‌కోల ప్రైవేటీకరణ వార్తలను ఖండించిన డిప్యూటీ సీఎం

# అందుకు దేశ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా

### ప్రభుత్వాధినేతగా 25 ఏళ్ల మైలురాయిని పూర్తి చేసుకున్న మోదీ

- ఈ స్థాయికి చేరుకుంటానని తాను ఎన్నడూ ఊహించలేదని వ్యాఖ్య
- ప్రజల నిరంతర ఆశీర్వాదంతోనే ఇది సాధ్యమైందంటూ దేశ ప్రజలకు కృతజ్ఞతలు
- దేశ ప్రజలే తనకు దైవ స్వరూపమని, వారి నమ్మకమే తన బలమన్న ప్రధాని
- 2001 అక్టోబర్ 7న గుజరాత్ సీఎంగా మొదలైన ఆయన ప్రస్థానం



ఢిల్లీ: ప్రభుత్వాధినేతగా తాను నిరంతరాయంగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకమే తనకు అతిపెద్ద బాధ్యత అని, తనపై ఈ దేశంలోని ప్రతి పౌరుడికీ గొప్ప హక్కు ఉందని ఆయన అన్నారు. నేడు ఢిల్లీలో జరిగిన 'వికసిత్ భారత్ సంకల్ప్ సభ'లో పాల్గొన్న మోదీ, మిగతా 2 లో

### త్వరలో బీజేపీలో కీలక పదవి అంటూ ప్రచారం.. బండి సంజయ్ నోట ఆసక్తికర మాటలు!



- బీజేపీ తనకు ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్న కేంద్ర మంత్రి
- ఏ బాధ్యత అప్పగించినా శిరసావహిస్తానని వ్యాఖ్య
- పదవుల కోసం పాకులాడే వ్యక్తి కాదని వెల్లడి
- కేసీఆర్ భూ వివాదాలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి డ్రామాలని విమర్శ
- 'ఓట్ చోరీ, సీట్ చోరీ' పేటెంట్ కాంగ్రెస్‌కే ఉందని ఆరోపణ

### ఐదు లక్ష్యాలు నిర్దేశిస్తూ.. భారతీయులకు
## సరికొత్త నినాదం ఇచ్చిన ప్రధాని మోదీ

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజల్లో సరికొత్త స్ఫూర్తిని నింపుతూ "మనం సాధించగలం" అనే కొత్త నినాదాన్ని ఇచ్చారు. తాను ప్రభుత్వ అధినేతగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని, బుధవారం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశం ముందు ఐదు భారీ లక్ష్యాలను ఉంచి, వాటిని సాధించి తీరాలని పిలుపునిచ్చారు. సరిగ్గా పాతికేళ్ల క్రితం, 2001 అక్టోబర్ 7న నరేంద్ర మోదీ తొలిసారిగా గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. కేశూభాయ్ పటేల్ తర్వాత రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రత్యేకమైన రోజును కేవలం జ్ఞాపకాలకే పరిమితం చేయకుండా, దేశం కోసం కొత్త సంకల్పం తీసుకునే రోజుగా ఆయన మలిచారు. "ఈ రోజు కేవలం గతాన్ని స్మరించుకునేది మాత్రమే కాదు, మన సంకల్పంలో కొత్త శక్తిని నింపే రోజు. మనం ఏదైనా సాధించగలమనే వాగ్దానాన్ని పునరుద్ఘాటించే రోజు" అని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా, 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యంతో పాటు మరో ఐదు కీలక లక్ష్యాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల ముందుంచారు. అవి:

1. ప్రపంచంలోని మొదటి మూడు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్‌ను నిలపడం.
2. ఆత్మనిర్భర్ భారత్ (స్వయం సమృద్ధి) సాధించడం.
3. భారత్‌ను ప్రపంచ తయారీ కేంద్రంగా (గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్) తీర్చిదిద్దడం.
4. ఒలింపిక్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడం.
5. అంతరిక్షంలోకి మానవసహిత యాత్రను చేపట్టడం.

ప్రధాని మోదీ ఒక్కో లక్ష్యాన్ని ప్రకటిస్తున్నప్పుడు, స్టేడియంలోని వేలాది మంది ప్రజలు "మనం సాధించగలం" అంటూ మిన్నంటేలా నినదించారు. ఈ ఉత్సాహం, ఆత్మవిశ్వాసం అసాధారణమైనవని ప్రధాని ప్రశంసించారు.

సంక్షోభాలను ఎదుర్కొని నిలిచాం

గతంలో సంక్షోభాలు తలెత్తినప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యేదని, కానీ నేడు సంక్షోభ సమయాల్లో భారత్ చూపుతున్న పటిష్ఠత, స్థితిస్థాపకత గురించి ప్రపంచం చర్చించుకుంటోందని మోదీ అన్నారు. "ఒకప్పుడు దేశంలో విధానపరమైన స్తబ్దత (పాలసీ పారాలిసిస్) గురించి చర్చ జరిగేది. నేడు సంస్కరణల ఎక్స్‌ప్రెస్ గురించి మాట్లాడుకుంటున్నారు" అంటూ అప్పటి యూపీఏ-2 ప్రభుత్వాన్ని ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు. చిన్న లక్ష్యాలు పెట్టుకోవడం దేశ సామర్థ్యాన్ని తక్కువ చేయడమేనని, అందుకే భారీ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ లక్ష్యాలన్నీ 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకేనని మోదీ స్పష్టం చేశారు.

సవాళ్ల నడుమ స్ఫూర్తి నింపే ప్రయత్నం

ప్రతిపక్షాల నుంచి విమర్శలు, నిరసనలు ఎదురవుతున్న తరుణంలో, ఈ కార్యక్రమం ద్వారా పార్టీ శ్రేణుల్లో, మద్దతుదారుల్లో మోదీ ఆత్మవిశ్వాసం నింపే ప్రయత్నం చేశారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఓటర్ల జాబితా సవరణ (సర్) విషయంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ సాగుతున్న నిరసనలు, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆరోపణలు, యూజీసీ మార్గదర్శకాలపై వ్యతిరేకత వంటి సవాళ్లను ప్రభుత్వం ఎదుర్కొంటోన్న నేపథ్యంలో, ప్రధాని ప్రసంగం బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపింది.

### అందుకు దేశ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా: ప్రధాని మోదీ

ఢిల్లీ: ప్రభుత్వాధినేతగా తాను నిరంతరాయంగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకమే తనకు అతిపెద్ద బాధ్యత అని, తనపై ఈ దేశంలోని ప్రతి పౌరుడికీ గొప్ప హక్కు ఉందని ఆయన అన్నారు. నేడు ఢిల్లీలో జరిగిన 'వికసిత్ భారత్ సంకల్ప్ సభ'లో పాల్గొన్న మోదీ, ఈ చారిత్రక మైలురాయి సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీకి ప్రజలు ఘన స్వాగతం పలికారు. పూలు చల్లుతూ, బీజేపీ జెండాలు ఊపుతూ 'భారత్ మాతా కీ జై', 'స్వాగత్ హై భాయ్ స్వాగత్ హై, మోదీజీ కా స్వాగత్ హై' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చాలామంది ఈ దృశ్యాలను తమ ఫోన్లలో బంధించేందుకు ఉత్సాహం చూపారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు, ఎప్పటికైనా ఈ మైలురాయిని చేరుకుంటానని అస్సలు ఊహించలేదు. ఇది ప్రజల నిరంతర ఆశీర్వాదానికి నిదర్శనం. ప్రజాస్వామ్యంపై అపారమైన విశ్వాసం ఉన్న భారతీయ జనతా పార్టీ, ఎన్డీఏ, ఇతర రాజకీయ సహచరులందరికీ నా కృతజ్ఞతలు. దేశ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. అసెంబ్లీ లేదా లోక్‌సభ ఎన్నికలు ఏవైనా, గత 25 ఏళ్లుగా ప్రజలు నన్ను తమ సేవకుడిగా ఎంచుకున్నారు" అని తెలిపారు. "నాకు ప్రజలే దైవ స్వరూపం. లక్షలాది మంది దేశప్రజల నమ్మకం, కార్యకర్తల కష్టమే నాకు ఎప్పటికీ అతిపెద్ద బలం. ఈ దేశం నాకు ఎంతో ఇచ్చింది. అందుకే దేశం పట్ల నా బాధ్యత కూడా అతిపెద్దది. నాపై ఈ దేశంలోని ప్రతి పౌరుడికీ గొప్ప హక్కు ఉందని నేను మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను" అని మోదీ భావోద్వేగంగా ప్రసంగించారు. ఈ 25 ఏళ్ల ప్రస్థానం పూర్తయిన సందర్భంగా ఈరోజు ఉదయం ఢిల్లీలోని సరోజినీ నగర్‌లో ఉన్న శ్రీ వినాయక మందిరాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న తన కుటుంబ సభ్యుల (ప్రజల) సంతోషం, శ్రేయస్సు, ఆరోగ్యం కోసం ప్రార్థించినట్లు ఆయన వివరించారు. 2001 అక్టోబర్ 7న కేశూభాయ్ పటేల్ స్థానంలో నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. వినాశకరమైన భుజ్ భూకంపం అనంతర పరిణామాలు, రాజకీయ, పరిపాలనాపరమైన సవాళ్లతో రాష్ట్రం సతమతమవుతున్న క్లిష్ట సమయంలో ఆయన ఆ పదవిని అలంకరించారు. 2014 వరకు ముఖ్యమంత్రిగా కొనసాగి, ఆ తర్వాత జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించి మూడుసార్లు ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు. ప్రధానమంత్రిగా మోదీ హయాంలో అంతర్జాతీయంగా భారత్‌కు గుర్తింపు గణనీయంగా పెరిగింది. ప్రభుత్వం దౌత్యపరమైన సంబంధాలను బలోపేతం చేయడం, ప్రపంచంలోని ప్రధాన దేశాలతో స్నేహపూర్వక సంబంధాలను కొనసాగించడం, 'గ్లోబల్ సౌత్' దేశాలకు భారత్‌ను కీలక గొంతుకగా నిలబెట్టడంలో ప్రత్యేక చొరవ తీసుకుంది.

### 12 అజెండా అంశాలకు ఆమోదం తెలిపిన ఏపీ కేబినెట్



అమరావతి: ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానాన్ని అభినందిస్తూ ఏపీ కేబినెట్ ప్రత్యేక తీర్మానం ఆమోదించిందని మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. 'తల్లికి వందనం'కు రూ.10,208 కోట్లు కేటాయించి 68.05 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి కల్పించడంతో పాటు.. వసతి గృహాలు, గురుకులాల డైట్ ఛార్జీలను 10 శాతం పెంచినట్లు చెప్పారు. విదేశీ, ప్రైవేట్ వర్సిటీలను ఆకర్షించే ఉన్నత విద్య విధానం-2026, గిరిజన విద్యార్థులకు ఐఐటీ-జేఈఈ, నీట్ కోచింగ్ సెంటర్, రేపల్లె ఆస్పత్రి విస్తరణ వంటి కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. విధి నిర్వహణలో మృతిచెందిన ఆశా కార్యకర్తలకు రూ.1.50 లక్షల వరకు గ్రాట్యుటీ, కొండేపిలో గురుకులానికి 7 ఎకరాలు, ఆయాభట్టుపల్లికి 7.66 ఎకరాల కేటాయింపుతో పాటు పేదల ఇళ్ల స్థలాల సమస్యల పరిష్కారానికి మంత్రుల సబ్‌కమిటీ ఏర్పాటు చేసినట్లు పార్థసారధి తెలిపారు.

కేబినెట్ భేటీలో 12 అంశాలకు ఆమోదం..

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన దాదాపు 3 గంటల పాటు సాగిన కేబినెట్ భేటీలో 12 అజెండా అంశాలకు ఆమోదం తెలిపారు. హార్టికల్చర్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ కోసం రూ.20.62 కోట్ల ప్రాజెక్టుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. వివిధ మండలాల్లో గిరిజన విద్యార్థుల కోసం ఐఐటీ-జేఈఈ, నీట్ కోచింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. కేబినెట్ భేటీకి మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్దన్‌రెడ్డి, సత్యకుమార్ యాదవ్, కందుల దుర్గేష్ గైర్హాజరయ్యారు. కేబినెట్ భేటీ అనంతరం రాజధాని భూముల అంశంపై మంత్రి నారాయణకు సీఎం పలు సూచనలు చేశారు. కేటగిరీ-4, ఎండోమెంట్ భూముల అంశంపై చర్చించారు. భూములకు సంబంధించిన న్యాయపరమైన అంశాలను పరిశీలించిన తర్వాత మరోసారి తన దృష్టికి తీసుకురావాలని సీఎం తెలిపారు.

## నిబద్ధతతో పనిచేస్తే నామినేటెడ్ పదవి

### 150 మంది కార్యకర్తలకు అవకాశం

### తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి లోకేశ్ వెల్లడి

అమరావతి: పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన నాయకులు, కార్యకర్తలు కొందర్ని ఎవరి సిఫారసు అవసరం లేకుండా నేరుగా నామినేటెడ్ పదవులకు ఎంపిక చేయనున్నట్లు తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. 2024 ఎన్నికలకు ముందు నుంచి పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఆరు కార్యక్రమాల్లోనూ పనితీరును ప్రామాణికంగా తీసుకుని పదవులకు ఎంపిక చేస్తామన్నారు. మొత్తం కార్యక్రమాల్లో అత్యుత్తమ పనితీరు కనబరచి, అవార్డులు అందుకున్నవారికి తొలి ప్రాధాన్యమిస్తామని చెప్పారు. ఆ తర్వాత ఐదు, నాలుగు కార్యక్రమాల్లో అవార్డులు సాధించినవారికి అవకాశమిస్తామన్నారు. మంగళవారం ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో అవార్డు విజేతలతో ఆయన ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. 'పార్టీ ఇచ్చిన కార్యక్రమాల్లో నిబద్ధతతో పాల్గొన్నవారిని గుర్తించి.. వారి స్థాయిని, సామర్థ్యాన్ని బట్టి రాష్ట్ర, జిల్లా స్థాయి నామినేటెడ్ పదవుల్లో నియమిస్తాం. ఈ ప్రతిపాదనకు పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ఆమోదం తెలిపారు. పదవుల కోసం సుమారు 150 మందిని ప్రాథమికంగా గుర్తించాం' అని వివరించారు.

కార్యకర్తలకు పట్టంకట్టేది ఎమ్మెల్యేలకు హెచ్చరిక

కార్యకర్తలకు మొదటి నుంచీ తెదేపా పెద్దపీట వేస్తోందని, అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామని లోకేశ్ తెలిపారు. వారి సంక్షేమానికి ఇప్పటి వరకు రూ.200 కోట్లు ఖర్చు చేశామన్నారు. 'ఎమ్మెల్యేలు నిరంతరం కార్యకర్తలతో మాట్లాడుతూ, వారికి అందుబాటులో ఉండాలని చెబుతున్నాం. మాట విననివారిని గట్టిగానే హెచ్చరిస్తున్నాం. కూటమి పార్టీలు విస్తృత సమన్వయంతో పనిచేస్తున్నాయి. ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలున్నా సర్దుబాటు చేసుకుంటూ ముందుకెళ్తాం. పార్టీ స్థాపించి నాలుగు దశాబ్దాలు దాటినా ఇంకా అన్ని జిల్లాల్లో కార్యాలయాల్లేవు. ప్రస్తుతం వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాం. భవిష్యత్తులో నియోజకవర్గ స్థాయిలోనూ పార్టీ కార్యాలయాలు నిర్మిస్తాం. ముఖ్యమంత్రి, నేను కార్యకర్తలతో నిర్వహిస్తున్న సమావేశాలు వచ్చే డిసెంబరు నాటికి 175 నియోజకవర్గాల్లోనూ పూర్తవుతాయి. తర్వాత రెండో దఫా సమావేశాలు ప్రారంభిస్తాం. ఇటీవల నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం 40 రోజుల కార్యక్రమంగా చేశాం. భవిష్యత్తులో ఇంకా తక్కువ రోజుల్లోనే ఇంటింటికీ చేరేలా లక్ష్యంతో కార్యక్రమాలు రూపొందిస్తాం' అని లోకేశ్ వెల్లడించారు.

### పాతికేళ్ల ప్రజా ప్రస్థానం..
## ప్రధాని మోదీకి ఏపీ కేబినెట్ అభినందన తీర్మానం

అమరావతి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాతికేళ్ల ప్రజా ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి ఆయనకు ఘనంగా అభినందనలు తెలియజేసింది. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా దేశానికి స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని అందిస్తున్నారని కొనియాడుతూ రాష్ట్ర కేబినెట్ ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించింది. అసాధారణ క్రమశిక్షణ, నిబద్ధత, గొప్ప దార్శనికతతో మోదీ దేశానికి విశిష్ట సేవలు అందిస్తున్నారని మంత్రివర్గం ప్రశంసించింది. తన దార్శనికత, స్పష్టమైన లక్ష్యాలు, సమర్థవంతమైన పాలనతో భారత్‌ను ప్రపంచపటంలో అత్యున్నత స్థానంలో నిలిపారని తీర్మానంలో పేర్కొంది. మౌలిక సదుపాయాలు, సాంకేతికత, సంక్షేమం, పారిశ్రామిక రంగాల్లో దేశాన్ని అభ్యుదయ పథంలో నడిపిస్తున్నారని మంత్రివర్గం స్పష్టం చేసింది. సృజనాత్మకతకు, నూతన ఆవిష్కరణలకు పెద్దపీట వేస్తూ పారదర్శకమైన, వేగవంతమైన పాలన అందిస్తున్నారని అభిప్రాయపడింది. సహకార సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాలను భాగస్వాములుగా చేస్తూ దేశాన్ని సర్వతోముఖాభివృద్ధి వైపు నడిపిస్తున్నారని కొనియాడింది. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ప్రధాని మోదీ దేశానికి స్థిరమైన, పటిష్ఠమైన నాయకత్వాన్ని అందిస్తున్నారని కేబినెట్ వెల్లడించింది. సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూనే, దేశ ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యమిచ్చి అంతర్జాతీయ వేదికలపై భారత్ గౌరవాన్ని ఇనుమడింపజేశారని ప్రశంసించింది. వ్యూహాత్మక భాగస్వామ్యాల ద్వారా ప్రపంచ దేశాలతో దౌత్య సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కృషి అనిర్వచనీయమని అభిప్రాయపడింది. ఆధునిక, సాంకేతిక, స్వయం సమృద్ధి కలిగిన నవభారత నిర్మాణానికి ప్రధాని మోదీ చేస్తున్న కృషి ప్రశంసనీయమని ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు తీర్మానం తెలిపింది. మోదీ దార్శనికత, రాజనీతిజ్ఞతతో భారత ప్రగతికి పటిష్ఠమైన పునాదులు పడ్డాయని ఏపీ మంత్రివర్గం అభిప్రాయపడింది. 21వ శతాబ్దం ప్రధాని మోదీ నాయకత్వానిదేనని, దేశసేవలో ఆయన మరిన్ని మైలురాళ్లను అధిగమించాలని ఆకాంక్షిస్తూ కేబినెట్ తన తీర్మానంలో పేర్కొంది.

### నా లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు..
## వాటిని మెడల్స్ గా భావిస్తా: రాహుల్ గాంధీ

ఢిల్లీ: ఈసీ కార్యాలయం ముట్టడి నేపథ్యంతో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను తేలిగ్గా తీసుకున్న కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తన లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్ని ఎఫ్ఐఆర్ లు నమోదు చేసుకున్నా తానేమీ వెనుకంజ వేయబోనని, ఆ కేసులను మెడల్స్ గా భావిస్తానని అన్నారు. సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందేనని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో నేడు జన్‌పథ్‌లోని సాగర్ రత్న రెస్టారెంట్‌లో విపక్ష ఎంపీల భోజన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారని, 'ఓట్ల దొంగతనం' అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఇదే సమావేశంలో ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా మాట్లాడుతూ.. 'ఇది లంచ్ మాత్రమే కాదు, ఒక లాంచ్ కూడా కావచ్చు' అని చమత్కరించారు. కాగా, మంవారం 'ఓట్ల దొంగతనం' జరిగిందంటూ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిన్న విపక్ష ఎంపీలు ఎన్నికల సంఘం కార్యాలయానికి ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సహా పలువురు నేతలు ఆకాశవాణి భవన్‌లోకి ప్రవేశించి సుమారు 8 గంటల పాటు బైఠాయించారు. అనుమతి లేకుండా భవనంలోకి ప్రవేశించినందుకు పోలీసులు వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌పై స్పందిస్తూ రాహుల్ గాంధీ, "నాపై ఇప్పటికే 45 ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయి. నా లక్ష్యం 100" అని తేలికగా వ్యాఖ్యానించారు. భోజన భేటీ అనంతరం, ఎంపీలందరూ జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపేందుకు సిద్ధంగా ఉన్న బస్సుల్లో బయలుదేరారు. మోదీ, అమిత్ షా, మోహన్ భగవత్, జ్ఞానేశ్ కుమార్ కలిసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని రాహుల్ ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో, పోలీసులు జంతర్ మంతర్, ఎన్నికల సంఘం కార్యాలయం వైపు వెళ్లే మార్గాల్లో భారీగా బారికేడ్లు ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేశారు.

### కుమార్తె పెళ్లికి తమిళనాడు సీఎం
## విజయ్‌ను ఆహ్వానించిన వైఎస్ షర్మిల

అమరావతి: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. తన కుమార్తె వివాహ వేడుకకు ఆయన్ను ఆహ్వానించేందుకు షర్మిల తన భర్త అనిల్ కుమార్‌తో కలిసి నేడు చెన్నై వెళ్లారు. అక్కడ ముఖ్యమంత్రి కార్యాలయంలో సీఎం విజయ్‌ను నేరుగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. వచ్చే నెల 25న తన కుమార్తె వైఎస్ అంజలి రెడ్డి వివాహం జరగనున్నట్లు షర్మిల తెలిపారు. ఈ వేడుకకు కుటుంబ సమేతంగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించాలని సీఎం విజయ్‌ను సాదరంగా కోరారు. ఈ సమావేశం అనంతరం షర్మిల సోషల్ మీడియా వేదికగా తన సంతోషాన్ని పంచుకున్నారు. తమకు సమయం కేటాయించిన సీఎం విజయ్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఆయన చూపిన ఆప్యాయత, అనురాగం ఎంతో ఆనందాన్ని కలిగించాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాబోయే దంపతులకు సీఎం విజయ్ తన శుభాకాంక్షలు తెలియజేసినట్లు వైఎస్ షర్మిల వివరించారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

### విష్ణువు చివరి అవతారమైన 'కల్కి'గా మోదీ
### కనిపిస్తున్నారు.. భూటాన్ ప్రధాని ఆసక్తికర వ్యాఖ్యలు

ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీపై భూటాన్ ప్రధాని షెరింగ్ టోబ్గే ప్రశంసల వర్షం కురిపించారు. మోదీని తనకు అన్నయ్యగా భావిస్తానని, ఆయనను విష్ణువు అవతారంగా కూడా చూస్తానని చెప్పారు. మోదీ 25 ఏళ్లుగా ప్రభుత్వ అధినేతగా కొనసాగుతూ ప్రజా సేవ చేస్తున్న తీరును కొనియాడారు. మోదీ నాయకత్వంలో పొరుగు దేశాలతో సంబంధాలకు భారత్ ప్రాధాన్యం ఇస్తోందని టోబ్గే పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్ దేశాల గొంతుకను ప్రపంచ వేదికపై బలంగా వినిపించడంలో మోదీ కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఆఫ్రికన్ యూనియన్‌ను జీ20లో శాశ్వత సభ్యుడిగా చేర్చడంలోనూ ఆయన కృషిని ప్రశంసించారు. మోదీతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న టోబ్గే.. ఆయనను చాలాకాలంగా అన్నయ్యగా భావిస్తున్నానని తెలిపారు. తర్వాత ఆయనను మార్గదర్శకుడిగా కూడా చూసినట్లు చెప్పారు. 2019లో మోదీని విష్ణువు అవతారంగా పేర్కొన్న విషయాన్ని గుర్తు చేసుకున్నారు. 2024లో ఢిల్లీలో మోదీని కలిసినప్పుడు తాను గతంలో చెప్పిన మాటల గురించి ఆలోచించానని, తాను తప్పుగా చెప్పలేదని తేల్చుకున్నానన్నారు. విష్ణువు చివరి అవతారమైన కల్కిగా మోదీ కనిపిస్తున్నారని టోబ్గే అన్నారు. అశాంతిని తొలగించి ధర్మాన్ని పునరుద్ధరించి కొత్త మార్పుకు నాంది పలికే అవతారమే కల్కి అని పేర్కొన్నారు. 'వికసిత్ భారత్' అంటే 'వికసిత్ భూటాన్' కూడా అని టోబ్గే వ్యాఖ్యానించారు. 2014లో ప్రధాని అయిన కొద్ది వారాల్లోనే మోదీ తన తొలి విదేశీ పర్యటనకు భూటాన్‌ను ఎంచుకున్న విషయాన్ని గుర్తు చేశారు. ఆ పర్యటనలో భారత్-భూటాన్ సంబంధాలను 'బీ4బీ'గా మోదీ అభివర్ణించారని తెలిపారు. అంటే 'భూటాన్ కోసం భారత్.. భారత్ కోసం భూటాన్' అని వివరించారు. భూటాన్ అభివృద్ధి ప్రణాళికలకు భారత్ అందిస్తున్న సహకారాన్ని టోబ్గే ప్రశంసించారు. 13వ పంచవర్ష ప్రణాళిక కోసం భారత్ అందించే సాయాన్ని మోదీ ప్రభుత్వం రూ.10 వేల కోట్లకు పెంచిందని చెప్పారు. విద్య, వైద్యం, మౌలిక వసతులు, జల విద్యుత్, సాంకేతికత, వ్యవసాయం, వ్యాపార రంగాల్లో ఇరు దేశాల సహకారం విస్తరించిందన్నారు. భూటాన్ రాజు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గెలెఫు మైండ్‌ఫుల్‌నెస్ సిటీ ప్రాజెక్టుకు భారత్ పూర్తి మద్దతు ఇస్తోందని తెలిపారు. రైలు మార్గాలు, సరిహద్దు మౌలిక వసతులు, విమాన, డిజిటల్ కనెక్టివిటీ అభివృద్ధి దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

### తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ..
## దర్శనానికి 12 గంటలు

తిరుపతి: తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తుల రద్దీ కొనసాగుతోంది. బుధవారం ఉదయం నాటికి, శ్రీవారి దర్శనం కోసం 31 వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్‌మెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు స్వామివారి దర్శనానికి సుమారు 12 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. మంగళవారం (అక్టోబర్ 6) ఒక్కరోజే 73,629 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 27,525 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం రూ. 5.33 కోట్లుగా నమోదైంది. అదేవిధంగా, టీటీడీ నిన్న 3.91 లక్షల లడ్డూలను భక్తులకు విక్రయించింది. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద సత్రంలో 1.75 లక్షల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. తిరుమలలోని అశ్విని ఆసుపత్రిలో 3,334 మందికి వైద్య సేవలు అందించినట్లు అధికారులు తెలిపారు. భక్తుల రద్దీ నేపథ్యంలో టీటీడీ తగిన ఏర్పాట్లు చేస్తోంది.

### రాయలసీమకు ఏం చేశారు?
## రూ.24,000 కోట్లు ఎక్కడ?: చంద్రబాబుపై రోజా ఫైర్

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాయలసీమలో కరవు, సాగునీటి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, అభివృద్ధిపై కేవలం గొప్పలు చెబుతోందని ఆమె ఆరోపించారు. చిత్తూరులో మీడియాతో ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ మాటలకు, క్షేత్రస్థాయి వాస్తవాలకు పొంతన లేదన్నారు. "రాయలసీమపై ప్రేమ ఉందని చెబుతారు. కానీ ఈ ప్రాంతానికి ఏం చేశారు? రూ.24,000 కోట్లతో ప్రాజెక్టులు చేపట్టామని అంటున్నారు. అవి ఎక్కడున్నాయో ప్రజలకు చూపించండి" అని రోజా సవాల్ విసిరారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రకటించాలని డిమాండ్ చేశారు. కరవు, చంద్రబాబు కవలలని, ప్రస్తుత పాలనలో నీటి కొరత మరింత తీవ్రమైందని ఆమె వ్యాఖ్యానించారు. వైఎస్ రాజశేఖర రెడ్డి, జగన్ హయాంలో చేపట్టిన సాగునీటి, వ్యవసాయ చర్యల నుంచి ప్రభుత్వం పాఠాలు నేర్చుకోవాలని రోజా సూచించారు. 'రైజింగ్ రాయలసీమ' అంటూ నినాదాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, కొత్తగా ఎన్ని ఎకరాలకు సాగునీరు అందించారో అధికారిక లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అబద్ధాలు చెప్పడంలో చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పోటీ పడుతున్నారని ఆమె ఆరోపించారు.

### ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం దసరా కానుక..
## రెండు డీఏలు విడుదల

హైదరాబాద్: దసరా పండుగ ముందు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. పెండింగ్‌లో ఉన్న రెండు విడతల కరవు భత్యాన్ని (డీఏ) మంజూరు చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 1వ తేదీన జరిగిన మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వం ఈ ఉత్తర్వులను వెలువరించింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, 2024 జనవరి 1 నుంచి డీఏ 33.67 శాతం నుంచి 37.31 శాతానికి, 2024 జులై 1 నుంచి 40.04 శాతానికి పెరగనుంది. దీంతో ఉద్యోగుల డీఏ మొత్తం 6.37 శాతం పెరిగినట్లయింది. పెరిగిన డీఏను అక్టోబరు నెల వేతనంతో కలిపి చెల్లించనున్నారు. అంటే నవంబరు 1వ తేదీన ఈ మొత్తం ఉద్యోగుల ఖాతాల్లో జమ కానుంది. 2024 జనవరి నుంచి 2026 సెప్టెంబర్ వరకు పేరుకుపోయిన బకాయిలను జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్) ఖాతాల్లో జమ చేస్తారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) పరిధిలోకి వచ్చే వారికి ఈ బకాయిలను విడతల వారీగా చెల్లించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వ ఖజానాపై ఏటా సుమారు రూ. 2,500 కోట్ల అదనపు భారం పడనుందని అంచనా. కేవలం బకాయిల చెల్లింపు కోసమే దాదాపు రూ. 6,174 కోట్లు అవసరమవుతాయి. తాజా పెంపుతో రాష్ట్రంలోని సుమారు 7 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లు, ఇతర అర్హత కలిగిన సిబ్బంది లబ్ధి పొందనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు, ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇప్పటికే వెల్లడించారు.

### యాదాద్రి ప్లాంట్‌పై హరీశ్‌కు భట్టి సవాల్..
## రూ.40,000 కోట్ల భారం ఎవరిదని ప్రశ్న!

హైదరాబాద్: తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై, మాజీ మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు గుప్పించారు. బొగ్గు సరఫరాకు సరైన ఏర్పాట్లు చేయకుండానే ప్లాంట్‌ను నిర్మించి రాష్ట్ర ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని ఆరోపించారు. ఈ తప్పిదాలకు ఎవరు బాధ్యత వహించాలని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎల్ నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో విద్యుత్ గరిష్ఠ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరిందని తెలిపారు. ఇంతటి డిమాండ్ ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఎలాంటి కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తోందని స్పష్టం చేశారు. వాస్తవాలు ఇలా ఉంటే, ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి అసత్యాలు ప్రచారం చేయడం సరికాదన్నారు. పదేళ్లు మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావు ఇలా బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం తగదని హితవు పలికారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి నుంచి బొగ్గు లింకేజీ ఇస్తామని హామీ ఇచ్చి యాదాద్రి ప్లాంట్‌ను ప్రారంభించిందని, కానీ ప్లాంట్‌కు అవసరమైన జీ9 గ్రేడ్ బొగ్గు సింగరేణిలో అందుబాటులో లేదని భట్టి గుర్తుచేశారు. సింగరేణి నుంచి 7 మిలియన్ టన్నులు, మిగిలింది దిగుమతి చేసుకుంటామని ఒప్పందాలు చేసుకున్నా, బీఆర్ఎస్ హయాంలో వాటిని నెరవేర్చలేదని విమర్శించారు. బొగ్గు అనుసంధానం లేకుండానే ప్లాంట్‌ను నిర్మించారా లేదా అనే దానిపై హరీశ్‌రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు చేసి మూడు యూనిట్లను ప్రారంభించిందని భట్టి వివరించారు. జెన్‌కో, ట్రాన్స్‌కోలను ప్రైవేటీకరిస్తారంటూ వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రతిపక్షాలు విద్యుత్ అంశంపై రాద్ధాంతం చేస్తున్నాయని, తమ ప్రభుత్వానికి ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.

### త్వరలో బీజేపీలో కీలక పదవి అంటూ ప్రచారం..
## బండి సంజయ్ నోట ఆసక్తికర మాటలు!

హైదరాబాద్: కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కు త్వరలో తెలంగాణ బీజేపీలో కీలక బాధ్యతలు అప్పగించనున్నారనే ప్రచారం జరుగుతున్న వేళ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ తనకు ఎన్నో పదవులు, అవకాశాలు ఇచ్చిందని చెప్పారు. తాను పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాదన్నారు. పార్టీ ఏ బాధ్యత అప్పగించినా శిరసావహిస్తానని, కార్యకర్తగా పార్టీ కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని బీజేపీ కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో 'సేవా జ్యోతి' ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండి సంజయ్.. కేసీఆర్ భూ వివాదాలపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పడం అంతా డ్రామానేనని విమర్శించారు. బీఆర్ఎస్ అవినీతిపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్‌కు లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలపై పోరాడే సత్తా బీఆర్ఎస్‌కు లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలు ఉన్నాయని ఆరోపించారు. ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ సహా విపక్షాలు చేస్తున్న విమర్శలపై బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. 'ఓట్ చోరీ, సీట్ చోరీ' పేటెంట్ కాంగ్రెస్‌కే ఉందని ఆరోపించారు. 1946లో కాంగ్రెస్ పీసీసీలన్నీ సర్దార్ పటేల్ ప్రధాని కావాలని ప్రతిపాదించినా.. నెహ్రూను ప్రధాని చేశారని విమర్శించారు. దేశంలో బోగస్ ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్సే చెప్పిందని, ఇప్పుడు వాటిని తొలగిస్తుంటే ఎందుకు అభ్యంతరం చెబుతోందని ప్రశ్నించారు. ప్రధాని మోదీకి ఓటు, సీటు చోరీ చేయాల్సిన అవసరం లేదన్నారు. కుటుంబం, బినామీ ఆస్తులు, వారసత్వ రాజకీయాలు ఆయనకు అవసరం లేదని చెప్పారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ సహా కొన్ని పార్టీలు చెప్పే మాటలు నమ్మి యువత మోసపోవద్దని బండి సంజయ్ సూచించారు. 2014కు ముందు, ఇప్పటి భారత్‌ను పోల్చి చూడాలని కోరారు. ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధ సంస్థ అని, అది బీజేపీ జేబు సంస్థ కాదన్నారు. రాజ్యాంగ సంస్థను బదనాం చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. ఎన్నికల సంఘాన్ని కలవాలంటే అపాయింట్‌మెంట్ తీసుకోవాలని రాహుల్ గాంధీకి సూచించారు. వందల మందితో వెళ్లి దాడి చేస్తే పోలీసులు అడ్డుకోక ఏం చేస్తారని ప్రశ్నించారు. అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు అనర్హుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడమే ఎస్ఐఆర్ లక్ష్యమన్నారు. తెలంగాణలో అక్రమ చొరబాటుదారుల ఓట్లపై కూడా బండి సంజయ్ ఆరోపణలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోనే 30 వేలకు పైగా రోహింగ్యాల ఓట్లు ఉన్నాయని అన్నారు.

### ఏపీలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు
### చేయబోతున్నాం: రామ్మోహన్ నాయుడు



అమరావతి: ఏపీలో కొత్త విమానాశ్రయాలను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. శ్రీకాకుళం, కుప్పం, నాగార్జున సాగర్ సమీపంలో, అమరావతి వంటి ప్రాంతాల్లో ఈ నూతన విమానాశ్రయాలు రానున్నాయని చెప్పారు. ఇప్పటికే శ్రీకాకుళం, కుప్పం ఎయిర్‌పోర్టులకు భూసేకరణ ప్రక్రియ పూర్తయిందని మంత్రి స్పష్టం చేశారు. విశాఖపట్నంలో జరిగిన సీఐఐ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంతో ఉత్తరాంధ్ర ప్రాంతం ఒక మినీ ఎకనామిక్ సిటీగా రూపాంతరం చెందనుందని కేంద్ర మంత్రి అన్నారు. ఈ ఎయిర్‌పోర్టు ఈ ప్రాంత అభివృద్ధికి ఒక చోదకశక్తిగా పనిచేస్తుందని, వలసలను నివారించడంలో కీలకపాత్ర పోషిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రలో భారీ పారిశ్రామిక అభివృద్ధి జరగనుందని, భోగాపురం విమానాశ్రయం ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణంగా నిలుస్తుందని ఆయన అభివర్ణించారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'విశాఖ ఎకనామిక్ రీజియన్' కూడా త్వరలోనే వాస్తవరూపం దాల్చనుందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

### ప్రజాసేవలో ప్రధాని మోదీ పాతికేళ్లు..
## లోకేశ్ ప్రత్యేక పూజలు



అమరావతి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అమరావతిలోని వెంకటపాలెం వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం ఆలయానికి చేరుకున్న ఆయన, ప్రధాని మోదీ పేరు మీద అర్చన జరిపించి స్వామివారిని దర్శించుకున్నారు. 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రధాని మోదీ ప్రస్థానం ప్రారంభమై, నేటితో 25 ఏళ్లు (రజతోత్సవం) పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో లోకేశ్ పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశ శ్రేయస్సు, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రధానికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఆయన తలపెట్టిన 'వికసిత్ భారత్' వజ్రసంకల్పం నెరవేరాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రధాని మోదీని 'ఆధునిక ఉక్కు మనిషి'గా అభివర్ణించిన లోకేశ్, ప్రపంచంలోనే దేశాన్ని అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలపాలనే లక్ష్యంతో ఆయన నిస్వార్థంగా పనిచేస్తున్నారని అన్నారు. ఆయనకు దేవుడు మరిన్ని శక్తియుక్తులు ప్రసాదించాలని ఆకాంక్షించారు. మోదీ ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా 'సేవా సంకల్ప్ యాత్ర' నిర్వహించడం దేశాభివృద్ధి పట్ల ఆయనకున్న నిబద్ధతకు నిదర్శనమని లోకేశ్ వ్యాఖ్యానించారు.

# ఉత్తమ జర్నలిస్టుగా ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు

ఎస్. ఎస్. ఆర్. దంపతులను ఘనంగా సత్కరించిన ఎడిటర్లు, సీనియర్ జర్నలిస్టులు





విజయవాడ, శ్రీ వార్త బ్యూరో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్న పత్రికా విలేకరులు తాము కరిగిపోతూ సమాజానికి వెలుగునిచ్చే మహోన్నతులని పాత్రికేయులకు ప్రభుత్వం అన్నివిధాలా సహకారం అందించాలని సీనియర్ పాత్రికేయులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విజయవాడ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం జరిగిన ఒక ప్రత్యేక సమావేశంలో సీనియర్ పాత్రికేయుడు, ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాలలో మంచి గుర్తింపుగల వ్యక్తిగా ఆయనకు " ఉత్తమ జర్నలిస్ట్ " అవార్డు ప్రధానం చేశారు. శ్రీ వార్త ఎడిటర్ కూరేటి సతీష్ మాట్లాడుతూ ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు ప్రజా సమస్యలపై పోరాటమే ఆయుధంగా రాజీ లేని పోరాటం సాగించారని ఆయన తమకు ఆదర్శమని చెప్పారు. సీనియర్ జర్నలిస్ట్ అన్నవరపు బ్రహ్మయ్య మాట్లాడుతూ తాను మచిలీపట్నం ఈనాడు స్టాఫ్ రిపోర్టరుగా పనిచేసిన కాలంలో మిత్రుడు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు కృష్ణా జిల్లా బంటుమిల్లి విలేకరిగా పనిచేశారని పత్రికా రంగానికి మంచి గుర్తింపు తెచ్చారన్నారు. తాను ఎంతో పని వత్తిడి మీద వున్నా ఎస్.ఎస్. ఆర్. కు జరుగుతున్న సన్మానం యావత్ పత్రికా రంగానికి జరుగుతున్న సన్మానంగా భావించి తాను కూడా హాజరైనానన్నారు. సీనియర్ పాత్రికేయులు మామిళ్ళపల్లి శివాచార్య ఫణి కుమార్ శర్మ బంటుమిల్లి ఈనాడు విలేకరిగా ఎస్. ఎస్ ఆర్. ఆంజనేయులు ఎన్నో సంచలనమైన వార్తలు వ్రాసారని, నేడు 70 ఏళ్ళ వయస్సులో కూడా అదేవరవడితో వార్తలు వ్రాస్తున్నారని జర్నలిస్ట్ కు వయస్సు కొలబద్దకాదన్నారు. సన్ ఫ్లవర్ న్యూస్ విజయవాడ బ్యూరో పాములపర్తి ప్రభాకరరావు మాట్లాడుతూ ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులుతో తనకు కేవలం రెండు సంవత్సరాల పరిచయముందని ఆయన తెలుగు ఉభయ రాష్ట్రాలో మంచి గుర్తింపు పొందారన్నారు. ఆధ్యాత్మిక రంగంలో కూడా ఆయన నిష్ణాతులని అన్ని దేవాలయాల చరిత్ర పుస్తకం రూపంలో భక్తులకు తెలియ చేశారని చెప్పారు.ఈ సందర్భంగా ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు, ఆయన సతీమణి శ్రీమతి జానకీ లక్ష్మి దంపతులకు శాలువాలు కప్పారు. సన్ ఫ్లవర్ న్యూస్ విజయవాడ బ్యూరో పాములపర్తి ప్రభాకరరావు వారికి పూలమాల వేసి, శాలువాలతో సత్కరించారు.పలువురు శాలువాలతో ఎస్. ఎస్. ఆర్. దంపతులను సన్మానించారు.ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్, పలు ప్రత్యేక అవార్డుల గ్రహీత అన్నవరపు బ్రహ్మయ్య, కానుక దిన పత్రిక ఎడిటర్ సత్తిరాజు మల్లికార్జున రావు, శ్రీ వార్త ఎడిటర్ కూరేటి సతీష్, సన్ న్యూస్ విజయవాడ బ్యూరో పాములపర్తి ప్రభాకరరావు, సీనియర్ పాత్రికేయులు, ఆధ్యాత్మిక సేవకులు మామిళ్లపల్లి శివాచార్య ఫణి కుమార్ శర్మ, విజయవాడ బి. ఎస్. ఎన్. ఎల్. రిటైర్డ్ అధికారి శంకర మల్లికార్జున శర్మ, సీనియర్ సాఫ్ట్ వేర్ ఉద్యోగి మదన నవీన్ రెడ్డి, హైదరాబాదు "అర్చక రత్న "శ్రీధరమల్లె గౌతమ్ కుమార్తదితరులు పాల్గొన్నారు.

# మీ ఆహార సేవకు అమ్మ ఆశీస్సులుండాలి.

దాతలు ముందుగా కలెక్టరేట్ (9154970454) నంబరులో సంప్రదించండిలి

భక్తుల ఆరోగ్యం, భద్రత విషయంలో భాగస్వాములుకండి...ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ శ్రీ వార్త న్యూస్:ఇంద్రకీలాద్రి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ప్రభుత్వం అన్ని విధాలా పటిష్ట ఏర్పాట్లు చేస్తోందని.. అయితే మరోవైపు స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు కూడా భక్తులకు బిస్కట్లు, ఇతర ఆహార పదార్థాలు పంపిణీ చేస్తుంటారని.. అయితే ఇలా పెద్ద మనసుతో, భక్తిభావంతో భక్తులకు ఆహార సేవ చేసేందుకు ముందుకొచ్చే వారు తొలుత కలెక్టరేట్ (91549 70454) నంబరులో సంప్రదించి, నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారమిక్కడ ఓ ప్రకటనలో కోరారు. భక్తుల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలను అధికారుల ధ్రువీకరణ అనంతరం నిర్వహించాలన్నారు.స్వచ్ఛందంగా సేవలందించేందుకు ముందుకొచ్చే వారికి అధికారులు తగిన మార్గదర్శకత్వం అందించడంతో పాటు, అవసరమైన భక్తులకు ఆహార పదార్థాలు చేరేలా సమన్వయం చేసి సహాయ సహకారాలు అందిస్తారని వివరించారు. అమ్మవారి సేవలో భక్తులు నిమగ్నమై ఉంటే.. ఆ భక్తులకు సేవలందిస్తున్న అధికార యంత్రాంగానికి సహకరిస్తూ,దసరా మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో స్వచ్ఛంద సేవా సంస్థలు, దాతలు కీలక భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.

# స్వచ్ఛ గ్రామాల ఏర్పాటులో ప్రజల భాగస్వామ్యం కీలకమైంది - ఎంపిడివో డి.సుబ్బారావు

-పెద్దగూడెంలో ఆకస్మిక పర్యటన చేసిన గ్రామ ప్రత్యేకాధికారి, ఎంపిడివో సుబ్బారావు





ఘంటసాల, శ్రీవార్త న్యూస్ స్వచ్ఛ గ్రామాల ఏర్పాటులో ప్రజల భాగస్వామ్యం కీలకమైందని గ్రామ ప్రత్యేకాధికారి, ఎంపిడివో డి.సుబ్బారావు అన్నారు. ఘంటసాల పెద్దగూడెంలో ప్రత్యేకాధికారి, ఎంపిడివో సుబ్బారావు మండల, గ్రామ స్థాయి అధికారులతో బుధవారం సాయంత్రం ఆకస్మిక పర్యటన చేశారు. పెద్దగూడెంలోని ప్రధాన రహదారులను, అంతర్గత రహదారులను పరిశీలించి, వివిధ ప్రాంతాల్లో ఉన్న చెత్త కుప్పలను తొలగించాలని ఆదేశించారు. పర్యటనలో భాగంగా స్థానిక ప్రజలు ఎంపిడివో సుబ్బారావుతో మాట్లాడుతూ ప్రధాన రహదారి వద్ద అప్రోచ్ రోడ్డు ఏర్పాటు చేయాలని, తాగునీటి పంపుల వద్ద సిమెంట్ బెడ్ ఏర్పాటు చేయాలని, చెత్తబండి సక్రమంగా కాలనీకి రావాలని, స్మశానం రోడ్డు అభివృద్ధి చేయాలని, ఆరోగ్య ఉప కేంద్రాన్ని కమ్యూనిటీహాలులోకి మార్చాలని, అంతర్గత రోడ్ల అభివృద్ధి చేయాలని, డ్రైయిన్ల పూడిక తీయించాలని కోరుతూ పలు సమస్యలను విన్నవించారు. సమస్యల పై స్పందించిన ఎంపిడివో సుబ్బారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గ్రామాల్లో పర్యటించడం జరుగుతుందన్నారు. ప్రధాన రహదారి అప్రోచ్ రోడ్డు, తాగునీటి పంపుల వద్ద సిమెంట్ బెడ్ ఏర్పాటు, డ్రైయిన్ పూడిక తీయించేలా చర్యలు తీసుకోవడంతో పాటు స్మశానం రోడ్డు, అంతర్గత రోడ్ల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. పరిసరాల పరిశుభ్రతలో పెద్దగూడెం ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని దీనికి ప్రజల సహకారం ముఖ్యమైందన్నారు. మీరంతా సహకరించాలని కోరారు. వీధిలైట్లు వెలిగేంత వరకు పెద్దగూడెంలోనే ఉండి వీధి లైట్లు సక్రమంగా వెలుగుతున్నాయా లేదో స్వయంగా చూసిన ఎంపిడివో లైట్ల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. డిప్యూటీ ఎంపిడివో వై. శివరామ ప్రసాద్, ఈవో టి.జయలక్ష్మీ, పంచాయతీ, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సిఐ యువకుమార్

## పోలింగ్ భూత్ పరిశీలించిన అవనిగడ్డ సి ఐ యువకుమార్



అవనిగడ్డ అక్టోబర్ 7 శ్రీవార్త మండల పరిధిలోని పాత ఎడ్లంక గ్రామంలోని 157 పోలింగ్ భూత్ ను బుధవారం అవనిగడ్డ సర్కిల్ ఇన్స్పెక్టర్ యువకుమార్ స్కూల్ ప్రిన్సిపాల్ రామకృష్ణ తో కలిసి పరిశీలించారు, రానున్న స్థానిక ఎన్నికల దృష్ట్యా ముందస్తుగా పర్యవేక్షణలో భూత్ తనికి చేస్తునట్టు సి ఐ యువకమార్ తెలిపారు,

# కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మండలి

ఎస్సీ, ఎస్టీ సోలార్ విద్యుత్ కనెక్షన్లు నూరు శాతం పూర్తి చేయాలి




అవనిగడ్డ అక్టోబర్ 7 శ్రీ వార్తఎస్సీ, ఎస్టీ సోలార్ విద్యుత్ కనెక్షన్లు నూరు శాతం త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. బుధవారం అవనిగడ్డలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో సేవా సేతు అభియాన్ - సోలార్ విద్యుత్ కనెక్షన్ల మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం ప్రయోజనాలు 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే నిరుపేద ఎస్సీ, ఎస్టీలకు చేరవేయాలన్నారు. ఈ కేటగిరి కింద మూడు మండలాల్లో 7,019 గృహాలు ఉంటే, వారిలో ఇప్పటికి రిజిస్టర్ అయిన 1,834 మందిలో 628 ఇళ్లకు సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించిన అధికారులు మిగిలిన ఇళ్లకు సోలార్ విద్యుత్తు సౌకర్యం కల్పించే ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు. నిత్యం ప్రకృతి విపత్తులతో ఇబ్బంది పడే ఈ ప్రాంతంలో సోలార్ విద్యుత్ కనెక్షన్లు పెరిగితే, అంతరాయం లేని విద్యుత్తు ఉత్పత్తి ఇంటిలోనే చేసుకోవచ్చన్నారు. విద్యుత్ ఖర్చులు గణనీయంగా తగ్గించడంతోపాటు, ప్రధానంగా కాలుష్య కారకం కాని గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోడీ ఉన్న కాలంలో అవనిగడ్డ శివారు కొత్తపేట అల్లుడు అయిన తిరుమలశెట్టి హరి నారాయణ రాష్ట్రంలో సోలార్ విద్యుత్తు వినియోగం విస్తృతంగా పెంచడంలో కీలక పాత్ర పోషించారన్నారు. గుజరాత్ రాష్ట్రంలో లభించిన సోలార్ విద్యుత్తు ప్రయోజనాలు ఈ రాష్ట్రంలో కూడా అందించేందుకు గత ప్రభుత్వంలో ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేసినప్పటికీ, రాష్ట్రంలో గతంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వ సహకారం లభించలేదన్నారు. పీఎం సూర్య ఘర్ ప్రయోజనాలు ప్రతి ఇంటికి అందించేందుకు కూటమి ప్రభుత్వం విశేష ప్రోత్సాహం అందిస్తోందన్నారు. సబ్ డివిజనులో 34,789 గృహాలు ఉంటే, ఇప్పటికి 849 కనెక్షన్ల ఏర్పాటు పూర్తయిందన్నారు. సోలార్ విద్యుత్తు ఏర్పాటుకు బ్యాంకు రుణాలు కూడా అందిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు మాట్లాడుతూ సోలార్ వెండర్లు కనెక్షన్ కోసం అదనపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం ఇచ్చే గ్యారెంటీకి అనుగుణంగా సోలార్ యూనిట్ పనిచేసేలా నాణ్యమైన మెటీరియల్ వినియోగించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సోలార్ స్టాల్స్, సింగిల్ డెస్క్, ప్రదర్శన అంశాలను ఎమ్మెల్యే సందర్శించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉయ్యూరు ఈఈ రాజేంద్ర బాబు, డీఈఈ నాగరాజు, తహసీల్దార్ అంకాలు, ఎంపీడీఓ వనజ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే మండలి

కార్యక్రమానికి హాజరైన అధికారులు

అక్రమాలను చూసీ చూడనట్లు వ్యవహరించి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దు

అధికారులకు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచన



అవనిగడ్డ అక్టోబర్ 7 శ్రీ వార్త అక్రమాలను చూసీ చూడనట్లు వ్యవహరించి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అధికారులకు సూచించారు. బుధవారం అవనిగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గంలోని అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా అరికట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పదేపదే చెబుతుంటే, అధికారులు పట్టించుకోకపోవడం సరికాదన్నారు. సీఎం, డిప్యూటీ మార్గదర్శకాలను తాను ప్రతి సమావేశంలోను అధికారుల దృష్టికి తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఈ తరహా అక్రమాలను ఎట్టి పరిస్థితుల్లోను ప్రోత్సహించేది లేదని స్పష్టం చేశారు. నాగాయలంకలో రేషన్ బియ్యం ఎవరో పట్టించే వరకూ పట్టుకోలేని పరిస్థితిలో ఉండకూడదని, ప్రభుత్వానికి ఎంత చెడ్డపేరు వస్తుందో ఆలోచించాలన్నారు. నియోజకవర్గంలో పనితీరుపై ముఖ్యమంత్రి సర్వేలు చేయిస్తూ ర్యాంకులు ఇస్తున్నప్పుడు మనం ఎంత జాగ్రత్తగా వ్యవహరించాలో ఆలోచించాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా జరిగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కంటే, అవినీతి, అక్రమాలు ర్యాంకులపై ప్రభావం చూపిస్తాయన్నారు. పేదలకు ఇచ్చే రేషన్ బియ్యం అక్రమ మార్గం పట్టకుండా శ్రద్ధ చూపాలని ప్రభుత్వం స్పష్టంగా చెబుతున్నా, క్షేత్ర స్థాయిలో రెవిన్యూ, పోలీస్ అధికారులు బాధ్యతగా పనిచేసి అక్రమ రవాణా అరికట్టాలని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే ఇలాంటి నిర్లక్ష్య వైఖరి కొనసాగించ వద్దని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల బాధ్యతలు చేపట్టిన మండల ప్రత్యేక అధికారులు పారదర్శకంగా, అవినీతి రహితంగా పరిపాలన చేయాలన్నారు. గ్రామాల్లో సురక్షిత త్రాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అసంపూర్తి భవనాలు పూర్తి చేసి ప్రారంభాలకు సిద్ధం చేయాలని సూచించారు. అందుబాటులో ఉన్న నిధులతో గ్రామ సచివాలయ భవనాలు, రక్షిత మంచినీటి పథకాలకు అవసరమైన పనులు, ప్రభుత్వం మంజూరు చేసిన జల జీవన్ మిషన్ నిధులతో త్రాగునీటి సౌకర్యాల కల్పనపై దృష్టి సారించాలని సూచించారు. గతంలో అవనిగడ్డ నియోజకవర్గానికి రాష్ట్ర స్థాయిలో 11వ ర్యాంక్, జిల్లాలో మొదటి ర్యాంక్ వచ్చిందని, అధికార యంత్రాంగం అందుకు అనుగుణంగా పని చేయాలని సూచించారు. సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అంకినీడు మృదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సింహాద్రి

## అప్పికట్ల అంకినీడు ప్రసాద్ మృతదేహానికి ఘన నివాళి



అవనిగడ్డ అక్టోబర్ 7 శ్రీ వార్త మండల పరిధిలోని చిన్న మాసారం గ్రామానికి చెందిన అప్పికట్ల అంకినేని ప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.ఈ సందర్భంగా బుధవారం ఉదయం వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన అవనిగడ్డ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గరికపాటి వెంకట కృష్ణారావు.మద్ది చిన్నపార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ బాబురావు

## విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం సృజనాత్మకత పెంపొందించాలి



అవనిగడ్డ అక్టోబర్ 7 శ్రీ వార్త విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ చందన బాబురావు అన్నారు. బుధవారం నారాయణ టెక్నో స్కూల్లో విద్యార్థులకు స్వయంగా కార్యక్రమాలు నిర్వహించి వారిలో ఆత్మవిశ్వాసం సృజనాత్మకత నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ద్వారా అవగాహన కల్పించారు. మా పిల్లలు మా వాయిస్ మా భవిష్యత్తు అనే నినాదంతో విద్యార్థులలో దాగివున్న ప్రతిభ నాయకత్వ లక్షణాలను వెలికి తీయడానికి ఈ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ కిడ్స్ కోఆర్డినేటర్ చలమలచెట్టి ప్రతిభ పేర్కొన్నారు. స్లాట్ విధానంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్ఎండి హెడ్ మరియు క్లస్టర్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య ఏవో సుబ్రహ్మణ్యేశ్వర రావు లతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు,

# నక్క వెంకట్ కు సన్మానించిన ఎడిటర్లు





విజయవాడ, అక్టోబర్ 7, శ్రీ వార్త న్యూస్,: సీనియర్ పాత్రికేయులు, నేటి దినపత్రిక సూర్య ఉమ్మడి కృష్ణాజిల్లా చీఫ్ బ్యూరో నక్క వెంకట్ కు పలువురు పత్రికా ఎడిటర్లు మర్యాదపూర్వకంగా సన్మానించారు. బుధవారం నాడు వారి కార్యాలయంలో నేషనల్ న్యూస్ ఎడిటర్ ఎంఎ ఖాజా మొహిద్దిన్, శ్రీ వార్త ఎడిటర్ కె.సతీష్, విజయప్రభ పత్రికా ఎడిటర్ బి శంకర్ తదితరులు వెంకట్ కు శాలువాతో సత్కరించి బొకేలు అందజేశారు.

# కడప జిల్లా పద్మశాలీయుల కార్తీక వనభోజన మహోత్సవ కరపత్రాల ఆవిష్కరణ



కడప శ్రీ వార్త న్యూస్: కడప జిల్లా పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ ఆదివారం కనుమలోపల్లె సమీపంలోని శ్రీ మానసాదేవి దేవస్థానం వద్ద నిర్వహించనున్న కార్తీక మాస వనభోజన మహోత్సవం కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు.బద్వేలులో జరిగిన కార్యక్రమంలో పద్మశాలి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాసా కోదండ రామ్, కడప జిల్లా ఉపాధ్యక్షులు సోమల సంజీవ, బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు పుత్తా శ్రీనివాసులు పాల్గొని కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహోత్సవానికి జిల్లా వ్యాప్తంగా పద్మశాలీయులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి నాయకులు చుప్పల ప్రహ్లాద, జొన్నాదుల చిన్న సుబ్బారాయుడు, మలాయతుల చెంద్రాయుడు, జొన్నాదుల వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# పతకం ఒక్కటే కాదు.. పీ4 స్ఫూర్తికి ఘన విజయం!

ఫలించిన జిల్లా కలెక్టర్ చొరవ..



విజయవాడ శ్రీ వార్త న్యూస్:కెనడాలో ఇటీవల జరిగిన కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో జి.కొండూరు మండలం, వెంకటాపురం గ్రామానికి చెందిన క్రీడాకారుడు సంకు కృపారావు బంగారు పతకం సాధించి ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గుర్తింపు తెచ్చారు. ఈ విజయం వెనుక ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం పీ4 స్ఫూర్తి పథం కూడా ఉంది. క్రీడాకారున్ని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బుధవారం కలెక్టరేట్‌లో అభినందించారు. మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని



ఆకాంక్షించారు.అంతర్జాతీయ స్థాయి పోటీలో పాల్గొనేందుకు అవసరమైన ఆర్థిక సహాయం కోసం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశను ఇటీవల కృపారావు కుటుంబ సభ్యులు ఆశ్రయించారు. ప్రతిభకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో కలెక్టర్ లక్ష్మీశ వెంటనే స్పందించి.. పీ4 ద్వారా సహకారం అందేలా చొరవచూపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పీ4 కార్యక్రమం ద్వారా మార్గదర్శిగా ముందుకు వచ్చిన సెంటిని బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను క్రీడాకారుడికి సహాయం అందించేలా అనుసంధానించి.. రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇప్పటికే వివిధ జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన కృపారావు కెనడాలో ఇటీవల జరిగిన కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించారు. అంతేకాకుండా ఛాంపియన్ ఆఫ్ ది ఛాంపియన్‌గా నిలిచారు. ఆయన సంకల్పం సాకారం కావాలని, ఆయన విజయంతో ఎన్టీఆర్ జిల్లా పేరు అంతర్జాతీయ క్రీడా వేదికపై మార్మోగాలని కలెక్టర్ లక్ష్మీశ గతంలో ఆకాంక్షించగా అది నేడు నిజమైంది.

# సూర్య దినపత్రిక బ్యూరో చీఫ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీ వార్త ఎడిటర్





విజయవాడ శ్రీ వార్త:విజయవాడలోని సూర్య దినపత్రిక రాష్ట్ర కార్యాలయంలో ఉమ్మడి ఎన్టీఆర్-కృష్ణా జిల్లాల బ్యూరో చీఫ్ ఎన్. వెంకట్ ను శ్రీ వార్త పేపర్ ఎడిటర్ కూరేటి సతీష్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఎన్ వెంకట్ మాట్లాడుతూ పాత్రికేయులు సమాజ హితం కోసం నిరంతరం కృషి చేయాలని, వాస్తవాలను నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకురావాలని అబి.ప్రాయ పడ్డారు.అనంతరం ఎన్.వెంకట్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కూరేటి సతీష్. యం డీ ఖాజా మొహిద్దిన్, బి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వార్త
జాతీయ తెలుగు దినపత్రిక



## దమ్మపేట బస్టాండ్‌ను బాగు చేయాలిపెట్రోల్ బంకును తొలగించాలి



అశ్వరావుపేట ఆర్సి / అక్టోబర్ 7 దమ్మపేట మండల కేంద్రంలోని బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును తొలగించి, బస్టాండ్‌ను ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ నాయకులు పండూరి వీరబాబు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దమ్మపేట బస్టాండ్‌లో గతంలో సంబంధిత పంచాయతీ అనుమతులు లేకుండానే ఆర్టీసీ యాజమాన్యం పెట్రోల్ బంకు నిర్మించిందని ఆరోపించారు. ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండాల్సిన బస్టాండ్ స్థలంలో పెట్రోల్ బంకు ఏర్పాటు చేయడాన్ని దమ్మపేట గ్రామ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారని తెలిపారు. ఈ విషయంపై గతంలో ప్రజలు ధర్నాలు నిర్వహించడంతో పాటు న్యాయస్థానాన్ని ఆశ్రయించారని పేర్కొన్నారు.పెట్రోల్ బంకునుతొలగించాలంటూ హైకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ సంబంధిత అధికారులు, ఆర్టీసీ యాజమాన్యం స్పందించకపోవడం బాధాకరమని వీరబాబు అన్నారు. ఇదిలా ఉండగా దమ్మపేట బస్టాండ్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రూ.95 లక్షలు మంజూరు చేయడంఅభినందనీయమన్నారు.ఇటీవల జరిగిన గ్రామసభలో బస్టాండ్ సమస్యను తాను ప్రస్తావించానని, ప్రజల అభిప్రాయాలు, కోరికలను గౌరవించి బస్టాండ్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని గతంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ప్రజల అభిప్రాయాలను గౌరవించి పెట్రోల్ బంకును తొలగించి బస్టాండ్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని కోరారు.ప్రజల సహకారంతో సమస్య పరిష్కారం కోసం ముందుకు సాగుతామని, అవసరమైతే ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని పండూరి వీరబాబు తెలిపారు. బస్టాండ్ అభివృద్ధి, పెట్రోల్ బంకు తొలగింపు విషయంలో ప్రజల పక్షాన సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ పూర్తి మద్దతుగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ప్రజలకు ఉపయోగపడే బస్టాండ్‌ను తిరిగి అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని, ఈ సమస్యకు అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రజాపాలనా? ప్రతీకార పాలనా?

## మల్లంపల్లి మైనింగ్ భూములపై సమగ్ర సర్వే చేపట్టాలి

### అక్రమాలు తేలితే పేదలకు

### భూములు అందించాలి: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ద్రోణచారి



మల్లంపల్లి, అక్టోబర్ 7మల్లంపల్లి మండలంలోని అసెండ్ భూములు, ఉమ్మర్ ఖాన్ భూములు, మైనింగ్‌కు సంబంధించిన ఇతర భూవ్యవహారాలపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజల ముందుంచాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ద్రోణచారి డిమాండ్ చేశారు. మైనింగ్‌కు సంబంధించిన నిబంధనలు పాటించారా లేదా అనే అంశంపై అధికారికంగా సర్వే నిర్వహించి, భూముల హక్కులు, వినియోగం, అనుమతులు తదితర అంశాలను పరిశీలించాలని కోరారు.ప్రభుత్వ భూములు లేదా పేదలకు చెందాల్సిన భూములు అక్రమ ఆక్రమణలో ఉన్నట్లు విచారణలో తేలితే, చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేసి అర్హులైన పేదలకు భూములు అందించాలని అన్నారు. కేవలం కేసీఆర్‌కు సంబంధించిన భూములపై మాత్రమే దృష్టి పెట్టకుండా మల్లంపల్లి మండలంలోని అన్ని మైనింగ్ భూవ్యవహారాలపై సమగ్ర సర్వే నిర్వహించాలని కోరారు. ప్రజలకు కావాల్సింది పారదర్శక పాలన తప్ప రాజకీయ కక్ష సాధింపు కాదని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత మల్లంపల్లి మండలంలో మైనింగ్ వ్యాపారులు అక్రమంగా ఆక్రమించుకున్నట్లు ఆరోపణలు ఉన్న భూములపై చట్టబద్ధమైన సమగ్ర సర్వే, విచారణ చేపడతామని ద్రోణచారి తెలిపారు. ప్రభుత్వ భూములు లేదా పేదలకు చెందాల్సిన భూములు అక్రమ ఆక్రమణలో ఉన్నట్లు తేలితే, చట్ట ప్రకారం వాటిని స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు తిరిగి అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

## మారుతి నగర్‌లో నరకం చూపిస్తున్న చెత్తాచెదారం..

## అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు.



జవహర్ నగర్, అక్టోబర్ జవహర్‌నగర్ చంద్రపురి కాలనీ-2 మారుతి నగర్ ప్రాంతంలో పేరుకుపోయిన చెత్తాచెదారం కారణంగా స్థానికులు తీవ్రమైన దుర్వాసనను ఎదుర్కొంటూ అనారోగ్యం పాలవుతున్నారు. ఎన్నిసార్లు కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేదని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెత్త దిబ్బల వల్ల విచ్చలవిడిగా తిరుగుతున్న వీధికుక్కల బెడదతో పిల్లలు బయటికి రావాలన్నా భయపడే పరిస్థితి నెలకొంది. ఈ సమస్యపై బూడిద వెంకటేష్ మాట్లాడుతూ తక్షణమే చెత్తను తొలగించాలని డిమాండ్ చేశారు. కాలనీ వాసి శ్రీ విద్యా మాట్లాడుతూ దుర్వాసనతో అనారోగ్యం పాలవుతున్నామని, పిల్లలు బయటికి రావడానికి కుక్కల భయంతో వణికిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంజుల, హేమవతి, చంద్రకళ, మీనాక్షీఅమ్మ, సరస్వతి, శంకరమ్మ, సురేష్, రామచందర్ తదితరులు పాల్గొని అధికారుల తీరుపై మండిపడ్డారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి చెత్తను తొలగించి కాలనీ ప్రజలను కాపాడాలని వారు కోరుతున్నారు.

## మల్లాపూర్‌లో గిరిజన మినీ గురుకులం,

## మోడల్ స్కూల్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల జిల్లా, అక్టోబర్ 07,;మల్లాపూర్ మండలంలోని గిరిజన మినీ గురుకులం, టీజీ మోడల్ స్కూల్‌ను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం సందర్శించి, విద్యార్థులకు అందుతున్న విద్య, వసతి, భోజనం, మౌలిక వసతులను పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, విద్యార్థుల హాజరు, బోధనా విధానం, విద్యార్థుల విద్యా ప్రగతి, తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యా పరిస్థితులు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, భోజనం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం, మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు, బోధనా ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులలో విద్యా సామర్థ్యాలు పెంపొందించేలా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న భోజనం నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని తెలిపారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యా సంస్థల్లో అవసరమైన అన్ని వసతులను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ పల్లికొండ నరేష్, జిల్లా విద్యాధికారి కె. రాము, తహసీల్దార్, ఎంపిడివో, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతో తల్లులు, చిన్నారులకు ఆరోగ్యం



మంథని, అక్టోబర్ 7: పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లులు, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శారద అన్నారు. పోషణ మాసం సందర్భంగా మంథని మండలం ఆరెంద గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించడంతో పాటు మూడు నుంచి ఆరు సంవత్సరాల చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై తల్లులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు సమతుల ఆహారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలను ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రాలకు పంపించి, విద్యపై ఆసక్తి పెరిగేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పిల్లలకు పోషక విలువలున్న ఆహారం అందించడం వంటి అంశాలపై తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు దొరగొల్ల లావణ్య, జాడి లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు సీహెచ్. హరిత, కే. సంధ్యారాణి, జి. రాజేశ్వరి, ఆశా కార్యకర్త స్వరూప, ఆయాలు రాజ, మల్లమ్మ, విజయలక్ష్మి, ఏఎన్ఎం లీలతో పాటు గర్భిణులు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## జాకారం గురుకులంలో న్యాయ అవగాహన సదస్సు

### బాలికలకు చట్టాలపై అవగాహన అవసరం

### మంచి స్పర్శ--చెడు స్పర్శపై ప్రత్యేక అవగాహన



ములుగు, 07 అక్టోబర్): జాతీయ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాల మేరకు ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ములుగు మండలం జాకారం గ్రామంలోని మినీ గురుకుల బాలికల విద్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న



జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి కె. చండీశ్వరి దేవి బాలికలకు మంచి స్పర్శ--చెడు స్పర్శ, బాల్యవివాహ నిరోధక చట్టం, పోక్సో చట్టం, సైబర్ నేరాలు, బాలకార్మికుల నిషేధ చట్టం, ఉచిత విద్యా హక్కు చట్టాలపై అవగాహన కల్పించారు.చిన్నారుల భద్రతపై అప్రమత్తంగా ఉండాలిఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలిచిన్నారులు తమ భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, చట్టాలపై అవగాహన పెంచుకుని మంచిగా చదివి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఉచిత న్యాయ సేవలను ఎలా పొందాలో వివరించారు. విద్యార్థినులకు అందుతున్న భోజనం, వసతులపై ఆరా తీశారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, ఇన్‌చార్జి వైస్ ప్రిన్సిపాల్ ఎస్. లత, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# బీసీ సంఘాలతో ఎంపీ కేశినేని చిన్ని భేటీ

### విజయవాడ ఉత్సవ్‌ను ప్రతి ఒక్కరూ 'మన ఉత్సవ్'గా భావించి విజయవంతం చేయాలి: ఎంపీ కేశినేని చిన్ని

### మైసూరు దసరాను మించేలా విజయవాడ దేవి శరన్నవరాత్రులు, విజయవాడ ఉత్సవ్ నిర్వహణకు కృషి చేయాలి




విజయవాడ, అక్టోబర్ 7విజయవాడ ఎంపీ కార్యాలయంలో వివిధ బీసీ సంఘాల నాయకులతో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సమావేశమయ్యారు. విజయవాడలో జరగనున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్--2.0ను విజయవంతంగా నిర్వహించేందుకు బీసీ సంఘాల సహకారం, భాగస్వామ్యంపై ఆయన చర్చించారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ విజయవాడ ఉత్సవ్ కేవలం ఒక కార్యక్రమం కాదని, విజయవాడ ప్రజలందరి పండుగ అని అన్నారు. నగరంలోని



ప్రతి ఒక్కరూ 'ఇది మన ఉత్సవ్' అనే భావనతో ఉత్సవాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.విజయవాడకు ఉన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పేలా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్‌ను అత్యంత ఘనంగా నిర్వహించాలన్నారు. మైసూరు దసరా ఉత్సవాలకు దీటుగా, మరింత వైభవంగా విజయవాడ ఉత్సవాలను నిర్వహించే దిశగా అందరూ కలిసి కృషి చేయాలని సూచించారు.విజయవాడ నగరంలోని వ్యాపార, వాణిజ్య సంస్థలు, వివిధ వృత్తి, సామాజిక సంఘాలు, బీసీ సంఘాలు, ప్రజా సంఘాలు ఉత్సవాల్లో భాగస్వాములై తమవంతు సహకారం అందించాలని ఎంపీ కోరారు. ప్రజలందరి భాగస్వామ్యంతో విజయవాడ ఉత్సవ్‌ను విజయవంతం చేసి, నగరానికి మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో బిల్డింగ్స్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు, మాజీ కార్పొరేటర్ కాకు మల్లికార్జున యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధి ఎం.వి. రావు, నమ్మి అప్పారావు యాదవ్, మేక వెంకటేశ్వరరావు తదితర బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మీ సేవ కేంద్రంపై ఏసీబీ విచారణకు డిమాండ్..

### అనుమతులు ఎక్కడ..?

### అధిక వసూళ్లు ఎందుకు..?

### గత ఫిర్యాదుపై చర్యలేమిటో తేల్చాలంటున్న ప్రజలు...

### తనిఖీ చేసి వాస్తవాలు వెల్లడించాలని డిమాండ్...



తిరువూరు, అక్టోబర్ 7,శ్రీ వార్త న్యూస్::ప్రభుత్వ సేవలను ప్రజలకు సులభంగా అందించాల్సిన మీ సేవ కేంద్రం నిర్వహణపై తిరువూరులో అనుమానాలు, ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. సంబంధిత నిబంధనలకు అనుగుణంగా కేంద్రం నిర్వహణ జరుగుతోందా..? అనుమతించిన ప్రదేశంలోనే కార్యకలాపాలు కొనసాగుతున్నాయా..? ప్రజల నుంచి నిర్దేశిత రుసుముల మేరకే వసూళ్లు చేస్తున్నారా..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వీటిపై సంబంధిత అధికారులు సమగ్రంగా తనిఖీ చేసి వాస్తవాలను వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు.

### అనుమతులు ఉన్నాయా..?

సదరు మీ సేవ కేంద్రానికి మంజూరైన అనుమతులు, కేంద్రం నిర్వహిస్తున్న ప్రదేశం, నిర్వాహకుడికి సంబంధించిన వివరాలు,



సేవలకు సంబంధించిన రుసుములపై అధికారులు రికార్డులను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. అనుమతి ఉన్న చిరునామాకు భిన్నంగా కేంద్రం నిర్వహిస్తున్నట్లయితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

### నిర్దేశిత రుసుములకు మించి వసూళ్లా..?

మీ సేవ సేవలకు ప్రభుత్వం నిర్ణయించిన రుసుముల కంటే అధికంగా వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలు అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. రుసుముల చార్ట్, దరఖాస్తుల రసీదులు, ఆన్‌లైన్ లావాదేవీలు, ఇతర రికార్డులను అధికారులు పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

### గత ఫిర్యాదుపై చర్యలేమిటి..?

కేంద్రం నిర్వహణ, అధిక వసూళ్లకు సంబంధించి గతంలోనే ఓ సామాజిక కార్యకర్త అధికారులకు ఫిర్యాదు చేసినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. ఫిర్యాదు వాస్తవంగా నమోదై ఉంటే దానిపై అధికారులు ఏం చేశారు..? తనిఖీ నిర్వహించారా..? నివేదిక రూపొందించారా..? ఏమైనా చర్యలు తీసుకున్నారా..? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. దీనిపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు.

### ఏసీబీ విచారణ కోరుతున్న ప్రజలు...

మీసేవ కేంద్రం పేరుతో అధిక వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణల్లో వాస్తవం ఉంటే, దానిపై సమగ్ర విచారణ జరిపించాలని కొందరు ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా లంచాలు, అక్రమ వసూళ్లకు సంబంధించి నిర్దిష్ట ఆధారాలు ఉంటే ఏసీబీ వంటి సంబంధిత దర్యాప్తు సంస్థల దృష్టికి తీసుకెళ్లాలని వారు అభిప్రాయపడుతున్నారు.

### అధికారుల తనిఖీ ఎప్పుడు..?

ప్రజల నుంచి ఫిర్యాదులు, ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో కేవలం మౌఖిక సమాధానాలతో కాకుండా క్షేత్రస్థాయిలో తనిఖీ నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. అనుమతులు, నిర్వహణ ప్రదేశం, రుసుముల వసూళ్లు, రికార్డులు, గత ఫిర్యాదులపై సమగ్రంగా విచారణ జరిపి నివేదికను వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.

### అవినీతి ఉంటే కఠిన చర్యలు

మీ సేవ కేంద్రం పేరుతో ఎక్కడైనా అక్రమ వసూళు
ల, లంచాలు లేదా నిబంధనలకు విరుద్ధమైన కార్యకలాపాలు జరుగుతున్నట్లు ఆధారాలు లభిస్తే సంబంధిత అధికార యంత్రాంగం నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఆరోపణలు నిరాధారమైతే ఆ విషయాన్ని కూడా అధికారికంగా వెల్లడించి నిర్వాహకుడిపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉందంటున్నారు.తిరువూరు ప్రజల్లో ప్రస్తుతం ఒకటే ప్రశ్న---మీ సేవ కేంద్రంపై అధికారిక తనిఖీ జరిగిందా..? జరగకపోతే ఎప్పుడు జరుగుతుంది..? గతంలో ఫిర్యాదు చేసి ఉంటే దాని పరిస్థితి ఏమిటి..? సంబంధిత అధికారులు పారదర్శకంగా వివరాలు వెల్లడించి ప్రజల్లో నెలకొన్న సందేహాలకు తెరదించాలని స్థానికులు కోరుతున్నారు.

# వారణాసి కోసం దేవర సెట్స్ ?



సూపర్‌స్టార్ మహేష్ బాబు మరియు దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో రాబోతున్న 'వారణాసి' సినిమాపై రోజురోజుకు అంచనాలు పెరుగుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ ఫిలిం నగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. తాజా సమాచారం ప్రకారం వారణాసి టీమ్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ 'దేవర' సినిమా కోసం వాడిన టెక్నికల్ బ్యాక్‌డ్రాప్‌ను ప్రత్యేకంగా అండర్ వాటర్/వాటర్ సెట్స్ వినియోగించబోతున్నట్లు తెలుస్తుంది. 'దేవర' సినిమాలోని సముద్రపు సన్నివేశాల కోసం హైదరాబాద్‌లోని శంషాబాద్ వద్ద భారీ వాటర్ ట్యాంక్ సెట్‌ను, బ్లూ మ్యాట్ టెక్నాలజీతో రూపొందించారు. ఇప్పుడు అదే సెట్‌ను 'వారణాసి'లో గంగా నది నేపథ్యంలో వచ్చే కీలక సన్నివేశాల కోసం రీ-డిజైన్ చేసి వాడుతున్నట్లు తెలుస్తోంది. నిజానికి ఈ షెడ్యూల్ విదేశాల్లో జరగాల్సి ఉంది. కానీ ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ ప్రయాణాలు రిస్క్ అని భావించిన రాజమౌళి, తెలివిగా ప్లాన్ మార్చి హైదరాబాద్‌లోనే షూటింగ్ కొనసాగిస్తున్నారు. ఈ సెట్‌లో మహేష్ బాబుపై భారీ రివర్ ఛేజ్ మరియు కొన్ని హై-టెక్ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. 'దేవర'లో వాడిన అడ్వాన్స్‌డ్ సినిమాటోగ్రఫీ టెక్నిక్స్ మరియు వాటర్ షూట్ ఎక్స్‌పర్టీస్‌ను ఈ షెడ్యూల్ కోసం ఉపయోగిస్తున్నట్లు సమాచారం.









### ఆ ఇమేజ్‌ను మోయడం ఒక భారం..
### అలాంటి హీరోలను చూస్తే జాలేస్తుంది: నాని

'మాస్ హీరో' ట్యాగ్ కోసం తాను పాకులాడటం లేదని స్పష్టం చేసిన నాని

'దసరా' తర్వాత 'హాయ్ నాన్న' చేయడమే తన వైఖరికి నిదర్శనమన్న హీరో

భవిష్యత్తులో భారీ చిత్రాలు చేసినా, ఒకే రకమైన ఇమేజ్‌లో ఇరుక్కోనని వెల్లడి

'ది ప్యారడైజ్' వంటి భారీ యాక్షన్ చిత్రంతో విజయం అందుకున్నప్పటికీ, తనకు 'మాస్ హీరో' ట్యాగ్ పై ఆసక్తి లేదని నేచురల్ స్టార్ నాని స్పష్టం చేశారు. ఆ ఇమేజ్‌ను నిలబెట్టుకోవడానికి నిరంతరం శ్రమించే నటులను చూస్తే తనకు జాలేస్తుందని ఆయన అన్నారు. 'హాలీవుడ్ రిపోర్టర్' ఇండియాకు ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో నాని ఈ వ్యాఖ్యలు చేశారు. "నా సినిమాల ఎంపికను చూస్తేనే ఆ విషయం స్పష్టంగా తెలుస్తుంది కదా? 'దసరా' తర్వాత నేను 'హాయ్ నాన్న' లాంటి ఫీల్ గుడ్ సినిమా చేశాను. ఇప్పుడు 'బ్లడీ రోమియో' తర్వాత కూడా ఒక సున్నితమైన ప్రేమకథను చేస్తున్నాను. నా ఎంపికలు ఎప్పుడూ మాస్ ఇమేజ్ కోసం ఉన్నట్లు సూచించలేదు" అని నాని వివరించారు. మాస్ హీరో ఇమేజ్ వల్ల విపరీతమైన ఒత్తిడి ఉంటుందని నాని అభిప్రాయపడ్డారు. "ఆ ఇమేజ్ కోరుకునే వారు నిరంతరం భారీ చిత్రాలు చేయాల్సి ఉంటుంది. మనసుకు నచ్చిన కథలను ఎంచుకునే స్వేచ్ఛ ఉండదు. ఎన్నో లెక్కలు వేసుకోవాలి. అలాంటి భారాన్ని నేను మోయాలనుకోవడం లేదు" అని ఆయన అన్నారు. అయితే, ఒక నటుడిగా 'ది ప్యారడైజ్' కంటే పెద్ద, భారీ చిత్రాలు చేసే అవకాశం ఉందని, కానీ ఒకే రకమైన పాత్రలకు పరిమితం కాకుండా విభిన్నమైన సినిమాలు చేస్తూనే ఉంటానని ఆయన తేల్చిచెప్పారు. తెలుగు చిత్ర పరిశ్రమలో 18 ఏళ్లుగా తాను ఉన్న స్థానం పట్ల పూర్తి సంతృప్తిగా ఉన్నానని, ఇంతకంటే పెద్ద స్టార్ అవ్వాలనే ఆశ తనకు లేదని నాని పేర్కొన్నారు. ఓపెనింగ్స్, ఇమేజ్ కంటే మంచి చిత్రాలకే తాను ఎక్కువ విలువిస్తానని ఆయన స్పష్టం చేశారు.

## నిజంగా రాముడే దిగొచ్చాడా అనుకున్నా!



బాలీవుడ్ లో అత్యంత భారీ బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం -రామాయణ్-. నితేష్ తివారీ దర్శకత్వంలో రూపొందుతున్న పౌరాణిక గాథపై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ముఖ్యంగా సినిమాలో శ్రీరాముడిగా రణబీర్ కపూర్ నటిస్తుండటంతో ఆయన పాత్ర ఎలా ఉండబోతుందా అని ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో సెట్‌లో రణబీర్‌ను రాముడి గెటప్‌లో చూసిన నటి సురభి దాస్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. - అత్యంత క్రూరమైన మృణాల్‌ని చూపిస్తాడట! సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న సురభి దాస్ షూటింగ్ సెట్‌లో రణబీర్ కపూర్‌ను చూసిన మొదటి క్షణాన్ని గుర్తు చేసుకున్నారు. రణబీర్ రాముడి గెటప్‌లో నడుచుకుంటూ వస్తుంటే ఒక్క క్షణం తాను తన కళ్ళను తానే నమ్మలేకపోయానని వెల్లడించారు. -నిజంగా ఆ శ్రీరాముడే సాక్షాత్తు భూమి మీదకు దిగి వచ్చాడా అన్నంత గొప్పగా రణబీర్ ఆహార్యం ఉందని మనసులో అనుకున్నాను. ఆయన కళ్ళలో ప్రశాంతత, గంభీరమైన రూపం చూసి తాను మంత్రముగ్ధురాలినయ్యానని పేర్కొన్నారు. - ఆలస్యమవుతున్న సర్దార్ 2 రిలీజ్ లేట్.. అసలు కారణం ఏమిటి? రణబీర్ కపూర్ ఈ పాత్ర కోసం ఎంతగానో శ్రమిస్తున్నారు. కేవలం బాహ్యరూపం మాత్రమే కాకుండా? శ్రీరాముడి వ్యక్తిత్వాన్ని ఆకళింపు చేసుకోవడానికి మాంసాహారాన్ని మానేసి, మద్యానికి దూరంగా ఉంటూ కఠినమైన నియమాలు పాటిస్తున్నారు. ఈ క్రమశిక్షణే ఆయన ముఖంలో ప్రత్యేకమైన తేజస్సును తీసుకువచ్చిందని, అది సెట్‌లోని అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోందని సురభి వ్యాఖ్యానించారు. నటుడిగా రణబీర్ తనను తాను మలుచుకున్న తీరు అద్భుతమని ఆమె కొనియాడారు. - టెక్ గురూ సంచలనం: టాలీవుడ్ నిర్మాతలు భయపడుతున్నారు! దర్శకుడు నితేష్ తివారీ ఈ చిత్రంలోని ప్రతి పాత్రను, ప్రతి సన్నివేశాన్ని అత్యంత సహజంగా, భక్తిభావం ఉట్టిపడేలా తీర్చిదిద్దుతున్నారు. విజువల్ ఎఫెక్ట్స్ , సెట్స్ పరంగా ఎక్కడా రాజీ పడకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో రామాయణ్ రూపొందుతోంది. ఇప్పటికే సోషల్ మీడియాలో లీక్ అయిన కొన్ని ఫోటోలు రణబీర్ లుక్‌పై పాజిటివ్ వైబ్స్‌ను క్రియేట్ చేయగా తాజాగా సురభి దాస్ చెప్పిన విషయాలు అభిమానుల్లో ఉత్కంఠను మరింత పెంచాయి. శ్రీరాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి నటిస్తోన్న ఈ సినిమా భారతీయ సినీ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. - ఇష్టమైన ప్లాట్ ను పైలెట్ కు అద్దెకు ఇచ్చిన హీరో! ఒక నటుడు తన పాత్రలో ఎంతగా లీనమైతే సెట్‌లోని తోటి నటీనటులు కూడా అంతటి ఆశ్చర్యానికి లోనవుతారో చెప్పడానికి సురభి దాస్ మాటలే నిదర్శనం. అలాగే సినిమాలో రణబీర్ కపూర్ - సాయి పల్లవిల మధ్య కెమిస్ట్రీ కూడా అద్భుతంగా పండనుందని సురభి దాస్ హింట్ ఇచ్చారు. వీరిద్దరూ ఆయా పాత్రల కోసం ప్రాణం పెట్టి నటిస్తున్నారని, సెట్‌లో వారి మధ్య జరిగే సంభాషణలు మరియు భావోద్వేగ సన్నివేశాలు ప్రేక్షకులను ఒక సరికొత్త లోకానికి తీసుకెళ్తాయని

## అత్యంత క్రూరమైన మృణాల్‌ని చూపిస్తాడట!

**ప్రస్తుతం అనురాగ్ కశ్యప్ కేవలం దర్శకత్వానికే పరిమితం కాకుండా..**

**నటుడిగా కూడా దక్షిణాదిన బిజీగా మారుతున్నారు.**



టాలీవుడ్‌లో -సీతారామం-, -హాయ్ నాన్న- వంటి సినిమాలతో పద్ధతిగా.. సున్నితంగా కనిపించే పాత్రలకే పరిమితమైన మృణాల్ ఠాకూర్‌ను భవిష్యత్తులో అత్యంత క్రూరమైన- తీవ్రమైన పాత్రలో చూపించబోతున్నట్లు ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్ హింట్ ఇచ్చారు. మృణాల్ కోసం ఒక సరికొత్త.. అసాధారణమైన కథాంశం తన దగ్గర ఉందని ఈ నటిలోని నటనను మరో కోణంలో ఆవిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఆయన పేర్కొన్నారు. ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ కావడంతో కొందరు నెటిజన్లు సరదాగా --మృణాల్ కెరీర్‌ను అనురాగ్ మార్చేయబోతున్నారు-- అంటూ కామెంట్స్ చేస్తున్నారు.- రెండేళ్ల వరకూ కెప్టెన్ కుర్చీకి దూరంగా!ప్రస్తుతం అనురాగ్ కశ్యప్ కేవలం దర్శకత్వానికే పరిమితం కాకుండా.. నటుడిగా కూడా దక్షిణాదిన బిజీగా మారుతున్నారు. ఇటీవల విడుదలైన -డెకాయిట్- చిత్రంలో అతడి రియలిస్టిక్ నటనకు విమర్శకుల నుంచి ప్రశంసలు దక్కుతున్నాయి. దక్షిణాదిన ఆయన పోషించిన నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. తెలుగులో కూడా ఆయనకు క్రేజ్ పెరుగుతుండటంతో టాలీవుడ్‌లో మరిన్ని క్రేజీ ప్రాజెక్టుల్లో ఆయన భాగం కాబోతున్నారని సమాచారం. ముఖ్యంగా గ్యాంగ్‌స్టర్ డ్రామాల్లో అతడి విలక్షణమైన బాడీ లాంగ్వేజ్‌కు దర్శకులు ప్రాధాన్యతనిస్తున్నారు. - నిజంగా రాముడే దిగొచ్చాడా అనుకున్నా! దక్షిణాదిన తమిళ చిత్ర పరిశ్రమలో కూడా అనురాగ్ కశ్యప్ తనదైన ముద్ర వేస్తున్నారు. ఇప్పటికే విజయ్ సేతుపతి -మహారాజా- వంటి చిత్రాల్లో విలన్‌గా మెప్పించిన ఆయన మరికొన్ని భారీ తమిళ సినిమాల్లో కీలక పాత్రలకు సంతకం చేశారు. అలాగే మలయాళ చిత్రాల్లోనూ ఆయన ప్రవేశం ఉంటుందని టాక్ వినిపిస్తోంది. ఒకవైపు బాలీవుడ్‌లో కల్ట్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉంటూనే మరోవైపు సౌత్ సినిమాల్లో నటుడిగా తన రెండో ఇన్నింగ్స్‌ను అద్భుతంగా కొనసాగిస్తున్నారు. - ఆలస్యమవుతున్న సర్దార్ 2 రిలీజ్ లేట్.. అసలు కారణం ఏమిటి? ఇక మృణాల్ ఠాకూర్ కెరీర్ విషయానికి వస్తే... ఈ ట్యాలెంటెడ్ బ్యూటీ ప్రస్తుతం పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులతో బిజీగా ఉంది. తెలుగులో నాని, విజయ్ దేవరకొండ వంటి హీరోలతో నటించిన తర్వాత ఇప్పుడు బాలీవుడ్ - సౌత్ మధ్య బ్యాలెన్స్ చేస్తోంది. ఇటీవల దేవగన్ సరసన నటించిన -సన్ ఆఫ్ సర్దార్ 2- కూడా విడుదలైంది. కొన్ని తమిళ ప్రాజెక్టులు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా.. నటనకు ప్రాధాన్యత ఉన్న వైవిధ్యమైన పాత్రలను మృణాల్ ఎంచుకుంటోంది. - టెక్ గురూ సంచలనం: టాలీవుడ్ నిర్మాతలు భయపడుతున్నారు! మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యంత బిజీ దశలో ఉంది, ఆమె చేతిలో వైవిధ్యమైన హిందీ ప్రాజెక్టులు ఉన్నాయి. వరుణ్ ధావన్ సరసన డేవిడ్ ధావన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న -హై జవానీ తో ఇష్క్ హోనా హై- ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉండగా.. ఇందులో సరికొత్త గ్లామరస్ రోల్‌లో కనిపించబోతోంది. అలాగే ఎంతో కాలంగా నిరీక్షిస్తున్న సస్పెన్స్ థ్రిల్లర్ -పూజా మేరీ జాన్- ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటోంది. ఇందులో మృణాల్ టైటిల్ పాత్రను పోషిస్తోంది. వీటితో పాటు 2027లో విడుదలకు సిద్ధమవుతున్న -రాకా- అనే భారీ ప్రాజెక్టులో బన్నీతో కలిసి నటిస్తోంది. ఈ భారీ చిత్రాలు మృణాల్ ను గ్లామ్ బిజ్ లో మరింత సుస్థిరమైన స్థానంలో నిలబెడతాయని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అంతేకాదు... అనురాగ్ కశ్యప్ వంటి దర్శకుడు మృణాల్‌ను -బ్రూటల్-గా చూపిస్తానంటే తన కెరీర్‌లో అదొక మేలిమలుపు కావడం ఖాయం. ఒక క్లాసిక్ బ్యూటీగా పేరు తెచ్చుకున్న మృణాల్..అనురాగ్ ప్రపంచంలో క్రూరమైన పాత్రలో ఎలా ఒదిగిపోతుందో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ కాంబినేషన్ సెట్స్ పైకి వెళ్తే వినోద రంగంలో అది మరో సంచలనమే అవుతుంది.



### మైసూరులో కీలక షెడ్యూల్..
### 'దాదా' షూటింగ్‌లో తిరిగి అడుగుపెట్టిన బాలయ్య

గాయం నుంచి పూర్తిగా కోలుకున్న బాలకృష్ణ



నటసింహం నందమూరి బాలకృష్ణ గాయం నుంచి పూర్తిగా కోలుకుని మళ్లీ సినిమా సెట్స్‌లో అడుగుపెట్టారు. ప్రస్తుతం ఆయన, దర్శకుడు గోపీచంద్ మలినేనితో చేస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'దాదా' షూటింగ్‌లో పాల్గొన్నారు. కర్ణాటకలోని మైసూరులో ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే గాయం కారణంగా శస్త్రచికిత్స చేయించుకుని విరామం తీసుకున్న బాలకృష్ణ, ఇప్పుడు పూర్తి ఉత్సాహంతో తిరిగి చిత్రీకరణలో చేరారు. చిత్ర యూనిట్ వర్గాల సమాచారం ప్రకారం.. మైసూరులో జరుగుతున్న ఈ షెడ్యూల్ చాలా కీలకమైంది. ఇందులో ప్రధానంగా టాకీ పార్ట్‌తో పాటు బాలకృష్ణ, ఇతర ముఖ్య నటీనటులపై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఈ షెడ్యూల్‌తో సినిమా నిర్మాణంలో ఒక ముఖ్యమైన దశ పూర్తవుతుందని మేకర్స్ భావిస్తున్నారు. బాలకృష్ణ పూర్తి ఆరోగ్యంతో తిరిగిరావడంతో చిత్ర యూనిట్‌లో కొత్త జోష్ నెలకొంది. గతంలో కాకినాడలో ఈ సినిమాకు సంబంధించిన ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్న సమయంలో బాలకృష్ణ కండరానికి స్వల్ప గాయమైన విషయం తెలిసిందే. వైద్యుల సలహా మేరకు ఆయన పూర్తిస్థాయిలో కోలుకోవడానికి ఒక చిన్న శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆ సమయంలో నిర్మాణ సంస్థ వృద్ధి సినిమాస్ ఓ ప్రకటన విడుదల చేస్తూ, బాలకృష్ణ ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే సెట్స్‌కు తిరిగి వస్తారని అభిమానులకు భరోసా ఇచ్చింది. చెప్పినట్టుగానే, ఆయన ఇప్పుడు పూర్తి ఆరోగ్యంతో షూటింగ్‌లో చేరారు. 'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో 'దాదా'పై సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. బాలకృష్ణను పవర్‌ఫుల్ మాస్ అవతార్‌లో చూపిస్తూ, స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఈ చిత్రంలో మంచు మనోజ్, కాజల్ అగర్వాల్ కీలక పాత్రల్లో నటిస్తుండటం విశేషం. ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తుండగా, అరవింద్ ఎస్ కశ్యప్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. సాయి మాధవ్ బుర్రా పదునైన సంభాషణలు రాస్తున్నారు. ఈ సినిమాను డిసెంబర్ 24న క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

# సంక్రాంతికి సీనియర్ హీరోల మధ్య వార్!

### మరోవైపు నందమూరి బాలకృష్ణ - గోపీచంద్ మలినేని కాంబినేషన్ కూడా సంక్రాంతి రేసులోకి వచ్చేందుకు సిద్ధమవుతోంది.



2027 సంక్రాంతి సీజన్ రిలీజ్ డేట్లపై అప్పుడే కర్చీఫ్ వేయడం మొదలైంది. సినిమా ప్రారంభానికి ముందే సంక్రాంతి రిలీజ్ అంటూ పోస్టర్లు వేసి మరీ డేట్లు లాక్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సీనియర్ హీరోలు కూడా ఎక్కడా తగ్గడం లేదనిపిస్తోంది. ఒకరికొకరు పోటీగా బరిలోకి దిగడానికి రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. మరోసారి సీనియర్ స్టార్ హీరోలు చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున దశాబ్దాల తర్వాత ఒకేసారి బాక్సాఫీస్ బరిలో దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నలుగురు దిగ్గజాలు తమ ప్రాజెక్టులతో పొంగల్ బెర్తులు ఖరారు చేసుకునే పనిలో ఉన్నారు. ఓసారి ఆ వివరాల్లోకి వెళ్తే.. - నిజంగా రాముడే దిగొచ్చాడా అనుకున్నా! వెంకటేష్ - అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఇద్దరి కలయికలో హ్యాట్రిక్ చిత్రంమిది. ఎఫ్ 2, ఎఫ్ 3 వంటి విజయాల తర్వాత వస్తోన్న చిత్రమిది. ఇందులో కల్యాణ్ రామ్ కూడా ఓ హీరోగా నటిస్తుండటంతో మల్టీస్టారర్ గా మారింది.

ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే జనవరి 15ని విడుదల తేదీగా ప్రకటించారు. ఆరకంగా సంక్రాంతి రేసులో తాము ముందే ఉన్నామని సంకేతాలు ఇచ్చారు. ఫ్యామిలీ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తూ అనిల్ రావిపూడి మార్కు వినోదంతో ఈ చిత్రం రాబోతుండటం వెంకటేష్‌కు పెద్ద ప్లస్ పాయింట్ కానుంది. - అత్యంత క్రూరమైన మృణాల్‌ని చూపిస్తాడట! మెగాస్టార్ చిరంజీవి కూడా వాల్తేరు వీరయ్య సెంటిమెంట్‌ను రిపీట్ చేసేందుకు సిద్ధమయ్యారు. బాబి దర్శకత్వంలో చిరంజీవి నటిస్తోన్న కొత్త సినిమాను సంక్రాంతి కానుకగానే ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్మాతలు పట్టుదలతో ఉన్నారు. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన సినిమా సంక్రాంతి విజేతగా నిలవడంతో, ఈసారి కూడా అదే మ్యాజిక్ రిపీట్ అవుతుందని మెగా ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

మాస్ ఎలిమెంట్లతో కూడిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టించడం ఖాయం చెప్పొచ్చు. - మరోవైపు నందమూరి బాలకృష్ణ - గోపీచంద్ మలినేని కాంబినేషన్ కూడా సంక్రాంతి రేసులోకి వచ్చేందుకు సిద్ధమవుతోంది. వీరిద్దరి గత చిత్రం వీరసింహారెడ్డి సంక్రాంతికి విడుదలై బాలయ్య కెరీర్‌లో మైలురాయిగా నిలిచింది. దీంతో మరోసారి అదే మాస్ కాంబో రిపీట్ అవుతుండటంతో థియేటర్ల వద్ద పోటీ రసవత్తరంగా మారనుంది. బాలయ్య మార్కు డైలాగులు, గోపీచంద్ టేకింగ్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణ కానున్నాయి.

అలాగే కింగ్ నాగార్జున కూడా సరైన కథతో రేసులో నిలుస్తున్నారు. 101వ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా రిలీజ్ చేసే ప్లాన్ లో ఉన్నారు. ఇలా ఈ సంక్రాంతి బాక్సాఫీస్ వద్ద నలుగురు సీనియర్ల మధ్య క్లాష్ ఆఫ్ ది టైటాన్స్ తప్పదనిపిస్తుంది ఒకే సీజన్‌లో నలుగురు సీనియర్ హీరోలు రావడం వల్ల బాక్సాఫీస్ వద్ద వసూళ్లు బాగానే ఉంటాయి. కానీ థియేటర్ల సర్దుబాటు అనేది పెద్ద సవాలుగా మారుతుంది. అభిమానుల మధ్య సోషల్ మీడియా వేదికగా జరిగే పోటీ మరోస్థాయిలో ఉంటుంది. అభిమానుల మధ్య వైరాలకు ఇలాంటి పోటా పోటీ రిలీజ్ లు కల్పిస్తుంటాయి.

# ఏపీ హజ్ 2027 సేవా సహాయకుల ముఖాముఖి





మంగళగిరి, అక్టోబర్ 7, శ్రీ వార్త న్యూస్:,: మంగళగిరి మండలం వడ్డేశ్వరం గ్రామంలోని డీజీపీ ఆఫీస్ పక్కన సి ఈ డి ఎం కార్యాలయంలో హజ్ 2027 కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ నుండి తాత్కాలికంగా అన్ని ప్రభుత్వ విభాగాల నుండి ఎంపికైన సేవా 78 సహాయకులకు ముఖాముఖి పరీక్షల నిర్వహణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. వీరిలో మార్కుల ఆధారంగా సెంట్రల్ హజ్ కమిటీ ఆఫ్ ఇండియా 19 మందిని ఎంపిక చేస్తారు. రాష్ట్ర హజ్ కమిటీ అధ్యక్షుడు హాజీ షేక్ హసన్ భాష, ఈ. వో అబ్దుల్ ఖాదర్ పర్యవేక్షణలో భారత హజ్ కమిటీ (ముంబై) ఆదేశాల మేరకు ముఖాముఖి పరీక్షలు ఉదయం 9 గంటలకు హాజరు, 9:30 నుండి 12:30 వరకు పత్రాల పరిశీలన, 10:30 నుండి సాయంత్రం వరకు ముఖాముఖి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మైనార్టీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సిహెచ్ శ్రీధర్, వక్ఫ్ బోర్డు సీఈవో యాకుబ్ భాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ హజ్ సేవకులు సేవా దృక్పథంతో పనిచేయాలని ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని, ప్రభుత్వ అధికారిగా కాకుండా సేవకుడిగా యాత్రలో పనిచేయాలని తెలియజేశారు. హజ్ హౌస్ నిర్మాణం త్వరలో చేపడుతామన్నారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్, సభ్యులు, హజ్ కార్యాలయ సిబ్బంది ధన్యవాదములు తెలిపారు.ఇస్లాం ధర్మంలోని ఐదు మూల స్తంభాలలో హజ్ ఒకటి. ఆర్థికంగా, శారీరకంగా స్తోమత ఉన్న ప్రతి ముస్లిం జీవితంలో ఒక్కసారైనా చేయవలసిన పవిత్ర యాత్ర మక్కాలోని కాబా దర్శనం, అరఫా మైదానంలో ప్రార్థన, మినా, ముజ్దలిఫాలో ఆచారాలు - పాపాల నుండి విముక్తి, అల్లాహ్ సాన్నిధ్యానికి మార్గం- హజ్ సమానత్వం, సోదరభావం, త్యాగానికి ప్రతీక. ప్రపంచ నలుమూలల నుండి లక్షలాది మంది ఒకే వస్త్రధారణలో ఒక్కటవుతారు.హాజీలకు సేవ చేయడం అత్యంత పుణ్యకార్యంగా భావిస్తారు, అందుకే సేవా సహాయకుల పాత్ర ఎంతో కీలకం అన్నారు. ఏపీ కూటమి ప్రభుత్వం - ముస్లిం సంక్షేమ పథకాలు సీఎం చంద్రబాబు నాయుడు విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుండి వెళ్లే ప్రతి హాజీకి రూ.1,00,000 ఆర్థిక సాయం. విజయవాడను అధికారిక ఎంబార్కేషన్ గా కేంద్రం ఆమోదించింది.మైనారిటీ సంక్షేమానికి భారీ బడ్జెట్ కేటాయింపు జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ,హజ్ కమిటీ సభ్యులు బాబా ఫక్రుద్దీన్, మన్సూర్ అలీ ఖాన్, షేక్ హుస్సేన్, షేక్ ఆబిద్, హజ్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తాం..

### మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు తుంగల హరిబాబు..



మచిలీపట్నం శ్రీ వార్త న్యూస్:న్యాయవాదుల రక్షణ చట్టం కోసం మచిలీపట్నం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఎదుట రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తుంగల హరిబాబు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పక్కనే ఉన్న తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకువచ్చారని, కూటమి ప్రభుత్వం లో మీనమేషాలు లే క్కించడం సరైనది కాదని అన్నారు. కక్షిదారులు యొక్క పరస్పర గొడవలలో న్యాయవాదులు కి ప్రాణ రక్షణ కరువైందని అన్నారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, న్యాయశాఖ మంత్రి స్పందించి సమస్య జేటిలం కాకుండా చూడాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పలు బార్ అసోసియేషన్ల లో న్యాయవాద రక్షణ చట్టం కొరకు నిరాహార దీక్షలతో శాంతియుతంగా ఉద్యమాలు చేస్తున్నాయని అన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా జూనియర్ న్యాయవాదుల కోసం ఇస్తానన్న పదివేల రూపాయలు స్టైఫండ్ కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. న్యాయవాదులకు హెల్త్ కార్డులు ఇళ్ల స్థలాలు వృద్ధులైన న్యాయవాదులకు పెన్షన్ వంటి సదుపాయాలు కల్పించాలని తుంగల డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన రిలే నిరాహారదీక్ష శిబిరంలో సీనియర్ న్యాయవాదులు పుప్పాల వెంకట్రావు, గుండు ప్రకాష్,మాజీ బార్ అసోసియేషన్ కార్యదర్శి గాదే శామ్యూల్, బండి బసవేశ్వర రావు తదితరులు దీక్షలో పాల్గొన్నారు. మంగళవారం జరిగిన దీక్షా శిబిరంలో సంఘ కార్యదర్శి సర్వ లలిత కుమారి మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, కమ్మిల విజయకుమార్, వైయస్సార్సీపి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు పల్లపోతు అంకరాజు, రాజ్ గురు తదితరులు ప్రసంగించి మద్దతు తెలియజేశారు

## మహోత్సవాలకు మహా సన్నాహాలు. మూడు ప్రధాన ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు

### ఎంతమంది వచ్చినా ఎక్కడా ఇబ్బంది లేకుండా సౌకర్యాలు

### అధికారులు ప్రణాళికాయుత సమన్వయంతో పనిచేయాలి...ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




విజయవాడ శ్రీ వార్త న్యూస్:విజయవాడకు ప్రత్యేకమైన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలతో పాటు సరస్ అజీవిక మేళా, విజయవాడ ఉత్సవ్--2.0 కూడా ఒకేసమయంలో జరగనున్న నేపథ్యంలో సమన్వయ శాఖల అధికారులు పటిష్ట సమన్వయంతో పనిచేయాలని.ఉత్సవాలను విజయవంతం చేయడంలో కీలక భాగస్వాములు కావాలని ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.బుధవారం కలెక్టరేట్ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అధికారులతో సమావేశ మయ్యారు. ఉత్సవాలకు చేస్తున్న ఏర్పాట్లపై చర్చించారు. ఈసారి వివిధ రాష్ట్రాల నుంచి కూడా ప్రముఖులు హాజరుకానున్నారని.. అదే సమయంలో సామాన్య భక్తులు, సందర్శకులకు పెద్దపీట వేస్తూ చేస్తున్న ఏర్పాట్లపై సమీక్షించారు. ఇంకా ఏవైనా పనులు మిగిలియుంటే యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని అధికారులను



ఆదేశించారు. దసరా ఉత్సవాలు ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా ప్రతి శాఖకు కేటాయించిన బాధ్యతలను ముందస్తు ప్రణాళికలకు అనుగుణంగా నిర్వర్తించాలని సూచించారు. భక్తులకు సంతృప్తికరమైన దర్శన అనుభవం కల్పించడంతో పాటు వారికి నగర పర్యటన ప్రత్యేక ఉత్సవాల ద్వారా మధురానుభూతులను మిగిల్చేలా చూడాలన్నారు. సరస్ మేళాలో దేశం నలుమూలల నుంచి స్వయం సహాయక సంఘాల మహిళల ఉత్పత్తులతో దాదాపు 650 స్టాళ్లను ఏర్పాటు చేయడం జరుగుతోందని.అదే విధంగా వినూత్న కార్యక్రమాలతో విజయవాడ ఉత్సవ్ వేదిక కానుందన్నారు. ప్రముఖుల పర్యటనలు, వేదికల ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక పోటీలు, ఫుడ్ ఫెస్టివల్స్, క్రీడాపోటీలు తదితరాలపైనా సమావేశంలో చర్చించి.. ప్రజల భాగస్వామ్యంతో ఉత్సవాల నిర్వహణను విజయవంతం చేయడంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.సమావేశంలో విజయవాడ ఆర్డీవో వెన్నెల శ్రీను, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ పీఠాధిపతులు మోస్ట్ రెవ. డాక్టర్ తెలగతోటి జోసెఫ్ రాజారావును ఘనంగా సన్మానించిన ఆర్‌టీఐ కార్యకర్తలు

### ప్రజా సమస్యల పరిష్కారానికి సమాచార హక్కు చట్టాన్ని బాధ్యతాయుతంగా వాడాలి:.. పీఠాధిపతుల సూచన



ఉయ్యూరు శ్రీ వార్త న్యూస్:సమాజ హితం కోసం, నిరుపేదల న్యాయం మరియు ప్రజా సమస్యల పరిష్కారంలో సమాచార హక్కు చట్టాన్ని (ఆర్టీఐ) ఆయుధంగా మలచుకుని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వినియోగించాలని విజయవాడ పీఠాధిపతులు మోస్ట్ రెవ.డాక్టర్ తెలగతోటి జోసెఫ్ రాజారావు పిలుపునిచ్చారు. కృష్ణా జిల్లా ఉయ్యూరు మండల పరిధిలోని ఆకునూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన



పరిశుద్ధ జపమాల మాత దేవాలయ ప్రతిష్ట మహోత్సవానికి విచ్చేసిన పీఠాధిపతులను, ఆర్‌టీఐ కార్యకర్తలు జంపాన శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సమాజ సేవలో, ఆధ్యాత్మిక రంగంలో పీఠాధిపతులు అందిస్తున్న విశేష సేవలను కొనియాడుతూ ఆర్‌టీఐ కార్యకర్తలు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం పీఠాధిపతుల నుంచి ప్రత్యేక ఆశీర్వచనాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా పీఠాధిపతులు తెలగతోటి జోసెఫ్ రాజారావు మాట్లాడుతూ సమాజంలో అవినీతి నిర్మూలనకు, పారదర్శకతకు సమాచార హక్కు చట్టం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.కార్యకర్తలు ఎలాంటి స్వార్థ ప్రయోజనాలకు తావులేకుండా,ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పనిచేయాలని అభినందించారు. చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఆర్‌టీఐ కార్యకర్తలపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్‌టీఐ కార్యకర్తలు జంపాన శ్రీనివాసరావు, బేతపూడి జోగేశ్వరరావు, మరీదు సాంబశివరావు, బొల్లా శివ పార్వతి, గుంజా హేమలత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## గుణదల సేవా సేతు అభియాన్ క్యాంపును సందర్శించిన ఏపీ ట్రాన్స్‌కో జేఎండీ సూర్య సాయి ప్రవీణ్‌చంద్



విజయవాడ శ్రీ వార్త న్యూస్:ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన అమలులో భాగంగా గుణదలలో ఏర్పాటు చేసిన సేవా సేతు అభియాన్ ప్రత్యేక క్యాంపును ఏపీ ట్రాన్స్‌కో జేఎండీ సూర్య సాయి ప్రవీణ్‌చంద్ మంగళవారం సందర్శించారు.క్యాంపులోని రిజిస్ట్రేషన్, అవగాహన, దరఖాస్తుల స్వీకరణ,



రూఫ్‌టాప్ సోలార్ సాంకేతిక సమాచారం, బ్యాంకింగ్ సేవల కౌంటర్లను జేఎండీ స్వయంగా పరిశీలించారు. వినియోగదారులతో మాట్లాడి పథకంపై వారి అవగాహన, సందేహాలు, దరఖాస్తు ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. బ్యాంకర్లు, సోలార్ సంస్థల ప్రతినిధులతో చర్చించారు.ఈ సందర్భంగా జేఎండీ మాట్లాడుతూ, సోలార్ వినియోగంతో విద్యుత్ బిల్లుల భారం తగ్గడంతో పాటు స్వచ్ఛ ఇంధనం ప్రోత్సాహం లభిస్తుందని, అక్టోబర్ 6,7,8 తేదీల్లో డిస్కం పరిధిలో జరుగుతున్న క్యాంపులను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.క్యాంపు నిర్వహణ తీరును ఏపీసీపీడీసీఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఢ హెచ్‌ఆర్) టీవీఎస్‌ఎన్ మూర్తి జేఎండీకి వివరించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఎస్‌ఈ హనుమయ్య, గుణదల ఈఈ విశ్వేశ్వర ప్రసాద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ల

## కొండలమ్మ అమ్మవారి అన్నదానానికి 250 కేజీల బియ్యం విరాళం



కృష్ణాజిల్లా శ్రీ వార్త న్యూస్:కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం వేమవరం గ్రామంలో కొలువైన శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా అక్టోబర్ 18న జరిగే మహా అన్నసమారాధనకు గుడివాడకు చెందిన రాజులపాటి లక్ష్మీనారాయణ 250 కిలోల (10 కట్టలు) బియ్యాన్ని విరాళంగా సమర్పించారు.దాతను దేవస్థాన చైర్మన్ ఈడే వెంకట విష్ణుమోహన్ రావు, కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు సత్కరించి ప్రసాదం అందజేశారు.అక్టోబర్ 18వ తేదీన జరిగే మహా అన్నసమారాధనకు భక్తులు వస్తురూపేణా లేదా ధనరూపేణా విరాళాలు అందించి దేవాలయం వద్ద రశీదు పొందాలని ఆలయ కమిటీ కోరింది.

## పోషకాహారలోప నివారణే

### ఉత్సవ్ సేవా సంకల్ప అభియాన్ లక్ష్యం :...సూపర్వైజర్ సత్యశ్రీ



పామర్రు శ్రీ వార్త న్యూస్: చిన్నారులు బాలింతలలో పోషకాహార లోప నివారణ నే ఉత్సవ్ సేవా సంకల్ప అభియాన్ లక్ష్యమనిపామర్రు ఐ సి డి నూతక్కి సత్యశ్రీ అన్నారు.పామర్రు సెక్టార్ పరిధిలోగల తోట నాయుడుపేట అంగన్‌వాడీ కేంద్రంలో 'ఉత్సవ సేవా సంకల్ప అభియాన్' ముగింపుకార్యక్రమాన్ని బుదవారంఉత్సాహంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,సమాజంలో సేవా భావాన్ని పెంపొందించడం, పోషకాహార లోపాన్ని నిర్మూలించడమే లక్ష్యంగా ఈ సంకల్ప అభియాన్ సాగిందన్నారు.కార్యక్రమంలో మహిళలకు పౌష్టికాహార అలవాట్లను వివరిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. అంగన్వాడి కేంద్ర నిర్వాహకురాలు స్వరూప రాణి నేతృత్వంలో జరిగిన ఈ వేడుకల్లో అంగన్వాడి కేంద్ర సహాయక కురాలు డి.నాగలక్ష్మి స్థానిక మహిళలు, గర్భిణీలు, బాలింతలు మరియు అంగన్‌వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వివిజి రాంజీ పై సామాజిక తనకి -విబిజి రాంజీ సదస్సు పై అవగాహన






ఘంటసాల, శ్రీవార్త న్యూస్ :మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఎంపీడీవో డి సుబ్బారావు ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ, వి బి జి రాంజీ పై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. గ్రామంలో మౌలిక వసతుల గుర్తింపు వంటి అంశాలతో మండలంలో వివిధ



గ్రామల వేతనదారులు, ఫించను దారులు, పద్దులకు అవగాహన చేయడమైనది. దానికి ఏపీడి రామనాథం, ఎస్ ఎస్ కే ఏ టి సంస్థ నుండి సిబిపిఎం ఈశ్వర్, ఎస్ టి ఎం కోనయ్య, సామంజిన తనిఖి బృందం ఆధ్వర్యంలో 200 మంది పై బడిన వేతనదారులకు పాటల ద్వారా పిఆర్ఏ, మ్యాట్ ర్యాలి ద్వారా అవగాహన కల్పించారు. సోషల్ ఆడిట్ స్టేట్ రిసోర్స్ పర్సన్స్ టి. నందిని ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ ఏర్పాట్లు ఘంటశాల మండలం ప్రోగ్రాం అధికారి డి. సుబ్బరావు, మండల ఏపీవో రాజ్ కుమార్, కొత్తపల్లి గ్రామపంచాయితి కార్యదర్శి బి అర్జునరావు నిర్వహించారు. కిరక్ స్టూడియో, విజయవాడ సోషల్ ఆడిట్ ప్రక్రియ మొత్తమును వీడియోగ్రఫీ చేశారు. కొత్తపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ ఎం. శ్రీనివాసరావు, అన్ని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొనడం జరిగింది.

## పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణ మెరుగుపడాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి



బాపట్ల జిల్లా అక్టోబరు 07 జిల్లాలో పారిశుధ్యం మరియు వీధి దీపాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి అధికారులకు పులుసూచన చేశారు. బుధవారం, స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి మాట్లాడుతూ, గడిచిన సంవత్సర కాలంలో పారిశుధ్యం మరియు వీధి దీపాల నిర్వహణపై ఐవిఆర్ఎస్ ద్వారా నిర్వహించిన ప్రజాభిప్రాయ నివేదికల మేరకు ఆయన అధికారులను ఆరా తీశారు. పారిశుద్ధ్య కార్మికులకు జీతాలను ప్రతినెల క్రమం తప్పకుండా చెల్లించాలన్నారు. 100% హాజరు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని పురపాలక సంఘ పరిధిలో పాలిశుద్ధ్య కార్మికుల జీతాలు, హాజరు విషయంలో గూగుల్ షీట్ తయారుచేసి వివరాలను నమోదు చేయాలన్నారు. కాలువలను 100% శుభ్రంగా ఉంచాలన్నారు. వీధి దీపాల నిర్వహణపై బాపట్ల పనితీరు సరిగా లేదని ఆయన అన్నారు. అందుగల కారణాలను ఆయన పురపాలక సంఘ డీఈని ఆరా తీశారు. రేపల్లె, చీరాల పురపాలక సంఘ పరిధిలో లేనటువంటి సమస్యలు బాపట్లలో తలెత్తుటకు గల కారణాలపై ఆయన ఆరా తీశారు. వీధి దీపాల నిర్వహణ విషయంలో ఏపీసీపీడీసీఎల్ అధికారులతో సమన్వయం చేసుకొని వీధిదీపాలు సకాలంలో వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఏమైనా సమస్యలు వస్తే అమ్యూనిటీ సెక్రటరీలు 12 గంటల లోపు చర్యలు తీసుకోవాలన్నారు. కావలసిన పరికరాలను వెంటనే సేకరించాలన్నారు. కాలువల శుభ్రత, ఇంటి నుండి చెత్త సేకరణ, సేకరించిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించుట, వీధి దీపాల నిర్వహణ మొదలగు అంశాలలో బాపట్ల పురపాలక సంఘం వెనుకబడి ఉందని ఆయన అన్నారు. పారిశుధ్య,వీధి దీపాల నిర్వహణలో అభివృద్ధి కనబరచాలని అన్నారు. రాబోవు సమావేశాలలో సచివాలయాల వారీగా సమీక్ష నిర్వహిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పురపాలక సంఘ డి ఈ కృష్ణారెడ్డి, వీక్షణ సమావేశం ద్వారా బాపట్ల, చీరాల, రేపల్లె రెవిన్యూ డివిజన్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ అమ్యూనిటీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ మహమ్మారిని ఎదుర్కొందాం ముందస్తు వైద్య పరీక్షలు తప్పనిసరి మంచి ఆహారపు అలవాట్లతో ఆరోగ్యం

ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్న ప్రారంభించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు అక్టోబరు 07 ప్రస్తుత ఆహారపు అలవాట్ల కారణంగా క్యాన్సర్ మహమ్మారి ప్రజలకు ముప్పుగా పరిణమించిందని, దీనికి ఉచితంగా పరీక్షలు నిర్వహించడం సంతోషకరమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. బుధవారం స్థానిక అంజుమన్ పాఠశాలలో కిమ్స్ శిఖర హాస్పిటల్ వారి సహకారంతో ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ క్యాన్సర్ ప్రమాదకారి అని, ముందుగా గుర్తించకపోతే ఇబ్బందిగా మారుతుందని చెప్పారు. సుమారు రూ.7 వేల వరకు ఖర్చయ్యే పరీక్షలను ఉచితంగా నిర్వహించారన్నారు. వైద్య శిబిరంలో సుమారు 120 మంది వరకు వైద్య సేవలు పొందారని తెలిపారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో అత్యాధునిక వైద్య సేవలను పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. నియోజకవర్గంలో ఏ ఒక్కరికి అనుకోకుండా అనారోగ్యం బారిన పడితే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఇప్పటికే రూ.15 కోట్లు అందించామని చెప్పారు. పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఈ సందర్భంగా తెలిపారు.

Pulisher,Owner and Editor kureti satish, printed by Teja cards and stationery ground floor 26-25-2durgi vari veedhi,opp Inox theater Gandhi nagar Vijayawada ,Andra Pradesh 520003.PRGS Nembar: APTEL/26/A4813, Editor: kureti satish,cell number:9866640784,H. No:21-651a,near Suvarna Kalyana mandapam,parasupeta machilipatnam Krishna Distric, Andra Pradesh.521001